



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

మంగళవారం 1 జూలై 2025 పేజీలు 12


## సున్నం చెరువు పరిరక్షణకు

# కఠిన చర్యలు తీసుకోవాలి

### పీఏసీ ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ



మాదాపూర్ మేజర్ న్యూస్ : మాదాపూర్ డివిజన్‌లోని సున్నం చెరువులో జరుగుతున్న అభివృద్ధి పనులను పీఏసీ ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా హైడ్రా అధికారులతో కలిసి చెరువు పరిధిని తనిఖీ చేసిన ఆయన, ఎఫ్టీఎల్ (పూర్తి ట్యాంక్ స్థాయి), బఫర్ జోన్ సరిహద్దులను తొలుత ఖరారు చేసి అనంతరం పనులు ప్రారంభించాలన్నారు.చెరువు సరిహద్దులను గతంలో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం వల్ల మార్చిన సంగతి బాధాకరమని, వాస్తవాలను తప్పుగా వివరించి హైడ్రా అధికారులను దారి తప్పించినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. హైడ్రా ఏర్పాటుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టిని ప్రశంసించిన గాంధీ గారు, ఆ పరిమితులను దుర్వినియోగం చేసిన అధికారుల తీరును తప్పుబట్టారు. సున్నం చెరువు పై జరుగుతున్న ఆక్రమణలపై ఆవేదన వ్యక్తం చేసిన ఆయన, గతంలో ఎంపీగా, ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు

మిగతా 2లో

## ఫుట్ పాత్ ఇలా...

# నడిచేది ఎలా...?

**ఆర్‌ఎఫ్‌సీ రోడ్‌లో... అలంకార ప్రాయంగా....'ఫుట్ పాత్'**
**'సారూ...నరికిన చెట్ల కొమ్మలు తొలగించరూ'..!**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి రైల్వే బ్రిడ్జి సమీపంలోని ట్రాఫిక్ పోలీసు స్టేషన్ నుంచి ఉప్పరిగూడ చౌరస్తా వరకూ మెయిన్ రోడ్డుపై ఫుట్ పాత్ ఇలా ఉంది. ఇటీవల విద్యుత్ శాఖ సిబ్బంది ఫుట్ పాత్ చెంతనే ఉన్న చెట్లకొమ్మలను నరికి అక్కడే పడేసి, తొలగించకుండా తమ పనై పోయిందంటూ ఎంచక్కా చేతులు దులుపుకుని వెళ్ళి పోయారు. చెట్ల కొమ్మలు నరకటం వరకే తమ పని, తొలిగించాల్సింది జీహెచ్ఎంసీ సిబ్బంది అంటూ నిర్లక్ష్యంగా నరికిన ఆ చెట్ల కొమ్మలను ఫుట్ పాత్ పై వదలి వేసి వెళ్ళి పోవడంతో పాదచారులు ఫుట్ పాత్ పై కాకుండా రోడ్ మీద నడిచి వెళ్ళాల్సిన దుస్థి తి ఏర్పడింది. విద్యుత్ శాఖ సిబ్బంది నిర్ల క్ష్యం కారణంగా దాదాపు అరకిలో మీటరు వరకూ ఫుట్ పాత్ లపై చెట్ల కొమ్మలు పడేసి ఉండటంతో పాదచారులు అసౌకర్యానికి గురవుతున్నారు. ఫుట్ పాత్ లు ఉన్నా అలంకారప్రాయంగా మారుతున్నాయని, మెయిన్ రోడ్ కావడంతో ఈ ఫుట్ పాత్ లను చిరు వ్యాపారులు ఆక్రమించుకుని ఎంచక్కా వ్యాపారం చేసుకుంటున్నా అడిగే నాధుడే లేడు, చర్యలు తీసుకునే వారే లేరని పాద చారులు వాపోతున్నారు. అసలే మెయిన్ రోడ్.. వాహనాల రద్దీ కూడా ఈ మార్గంలో అనునిత్యం అత్య ధికంగా ఉంటుంది. సమీ పానే మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీసు స్టేషన్, మసీదు, దర్గా ఉంది. మౌలాలి రైల్వే స్టేషన్‌కు

మిగతా 2లో

## ప్రజావాణి విన్నపాలను

# వెంటనే పరిష్కరించాలి

### మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

### జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణికి 178 అర్జీలు




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ప్రజావాణి విన్నపాల పరిష్కారంలో జాప్యం జరగకుండా చూడాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పాల్గొన్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పౌరులు

మిగతా 2లో

# పేదల ఇండ్లను కూల్చాలని చూస్తే యుద్ధం చేస్తా

- దమ్ముంటే ఇండ్ల పట్టాలివ్వాలి
- పేదల జోలికొస్తే చూస్తు ఉరుకోను
- ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల ఇండ్లను కూల్చడమేనా



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః పేదల ఇండ్లను కూల్చాలని చూస్తే యుద్దం చేస్తామని, కాగ్రెస్ ప్రభు త్వానికి దమ్ము ఉంటే జవహర్ నగర్ ప్రాంత ప్రజలందరికి ఇండ్ల పట్టాలివ్వాలని మల్కాజ్‌గిరి నియోజవకర్గ పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం కాప్ర మండలం జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని బాలాజీనగర్ అంబేద్కర్, జగ్జీవన్‌రాం చౌరాస్తాలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన జవహర్‌నగర్ ప్రజా సమస్యల పరిష్కా రానికై పోరుబాట కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆయనతో పాటు ఉప్పల్ నియో జకవర్గ మాజీ శాసన సభ్యులు బేతి సుభాష్‌రెడ్డి, ఎన్వీ్వ ఎస్ఎస్ ప్రభాకర్ తదితరులు హాజరైనారు. గబ్బిలాల్‌పేటలో 30 ఏడ్ల క్రితం నిర్మించుకున్న ఇంటికి మరమ్మత్తులు చేసుకుంటే ఇంట్లో సామనులు ఉండగానే తెల్లవారుజామున వచ్చి పోలీసులచే బయటకు ఇడ్చి తన ఇళ్లును కూల్చివేశారని నలుగురు ఆడబిడ్డల వితంతు రోజా అనే వృద్దమహిళ రోదిస్తూ తన బాధను ఎంపీకి తెలియజేయడంతో రెవెన్యూ అధికారులపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు ఎంపీ ఈటల. ఈసందర్భంగా

మిగతా 2లో

సూర్య
www.suryaa.com

మంగళవారం
1 జూలై 2025

## బేగంబజార్ డివిజన్‌లో రూ.45లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే టి. రాజాసింగ్




అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః గోషామహల్ నియోజకవర్గం బేగంబజార్ డివిజన్‌లో సుమారు రూ. 45లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులను గోషామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్ ప్రత్యేకంగా స్థానిక కార్పొరేటర్ జి. శంకర్ యాదవ్‌తోకల్సి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ఏమ్మెల్యే టి. రాజాసింగ్ ప్రత్యేకంగా యాదవ్ భవన్,రాంనాథ్ ఆశ్రమం, గౌలిగూడ చమన్ ప్రాంతాల్లో అభివృద్ధి పనులను ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో బి.జె.పి. జిల్లా సీనియర్ నేత వి. పాండు యాదవ్, గోల్కొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘునందన్ యాదవ్, గోపాల్ చౌదరి, లడ్డు యాదవ్,పారస్ యాదవ్,గణేష్ యాదవ్, బండా క్రాంతి, విజయ్ యాదవ్,పార్టీ నేతలు,కార్యకర్తలు బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఇండ్లను కూల్చాలని చూస్తే యుద్ధం చేస్తా

**మొదటి పేజీ తరువాయి :**వారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ, దౌర్జన్యంతో కూడిన అప్రజాస్వామిక పాలన కొనసాగిస్తోందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తమ బతుకులు బాగు పడుతాయని ప్రజలు నమ్మి ఓట్లు వేస్తే ఆప్రజలనే ప్రభుత్వం నట్టేట ముంచుతుందన్నారు. అధికారంలోకి వచ్చి 18 నెలలు పూర్తిన ఎక్కడ ఎలాంటి అభివృద్ధి జరగలేదని మాటల గారడితో ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తున్నారని, సీఎంగా రేవంత్‌రెడ్డి పూర్తిగా విఫలం అయ్యారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే హైడ్రాను తీసుకవచ్చి పేదప్రజల కడుపుకొడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 30 ఏడ్లుగా జవహర్‌నగర్‌లో చిన్న చిన్న రేకుల గదులు, గుడిసెల్లో నివసిస్తున్న పేదలకు ఇండ్లు నిర్మించుకుని నివసిసంచే హక్కు లేదా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల ఇండ్లను కూల్చడమేనా అని ధ్వజమెత్తారు. పొట్ట చేత పట్టుకొని ఇతర రాష్ట్రాల నుంచి పేదలు అనేక మంది జవహర్‌నగర్ ప్రాంతానికి వలస వచిన వారు ఇండ్లు నిర్మించుకుంటే పోలీస్ బందోబస్తుతో రెవెన్యు అధికారులు వచ్చి కూల్చివేయడమెంటని మండ్డిపడారు. 30, 60 గజాల్లో ఇళ్లు కట్టుకుంటే ఉన్నోడో లే నోడో కూల్చివేస్తున్న ముర్ఖుల్లారా చెప్పాలని, ఇండ్లు కూలుస్తున్న వారికి పేదల ఉసురు ముడుతుందన్నారు. ప్రజలు సొంత స్థలాల్లో ఇళ్లు నిర్మించుకోవాలంటే అధికారులకు ముందుగా లంచాలివ్వాలనా, ఇచ్చినా, ఇవ్వకున్నా ఇండ్లలో సామానులు ఉన్నా కూల్చివేస్తారా కొడకాల్లారా జాగ్రత్త అంటూ ఆగ్రహంతో ప్రసంగించారు. బంజారహిల్స్‌లో ఎకరా రూ.50, 60, 100కోట్లు పలుకుతున్న భూములను అధికార పార్టీ నేతలు కబ్జా చేసి ఆక్రమించుకుంటే వారికి క్రమబద్ధీకరించేందుకు రిజిస్ట్రేషన్ చేయడానికి జీవో 59 తీసుకొచ్చారని ఆరోపించారు. వాళ్లకు రిజిస్ట్రేషన్ చేస్తావురా కొడకా పెదోళ్లకు 30 గజాలు, 60 గజాలు ఉండొద్దా కొడకా, సూరారం బస్తీలో, జవహర్‌నగర్ అరుందతినగర్ బస్తీల్లో గద్దల్లా పడి ఇళ్లు కూల్చివేస్తున్నారన్నారు. డంపింగ్ యార్డు వల్ల సమీప ప్రాంతాల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే వేరె ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేశారు.30 ఏళ్ల క్రితం నిర్మించుకున్న గుడిసెలు, చిన్నపాటి రేకుల ఇండ్లకు ఇప్పుడు మరమ్మత్తులు చేసుకోవడం తప్పా అని, కూల్చడం ఏంటని అధికారులు ప్రజల పన్నులతో జీతాలు తీసుకుంటున్నారని గుర్తుంచుకోవాలని సూచించారు. అధికారులకు దమ్ము ఉంటే ఈప్రాంతాన్ని పరిశీలించి పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలన్నారు. కాదని పేదల ఇండ్లను కూల్చాలని చూస్తే మీతో యుద్ధం చేయడానికైనా సిద్దంగా ఉన్నానని తెలిపారు. పేదల ఇండ్ల జోలికొస్తే చూస్తూ ఉరుకోబోమని కలెక్టర్ కార్యలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈప్రాంత ప్రజలకు న్యాయం జరిగే వరకు పోరాటం ఉదృతం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి ఎనుగు సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్‌యాదవ్, మల్లారెడ్డి, బుద్ది శ్రీనివాస్, విక్రంరెడ్డి, కావలి మహేందర్‌యాదవ్, రంగుల శంకర్, చంద్రారెడ్డి, జవహర్‌నగర్ తూర్పు, పడమర శాఖ అధ్యక్షులు జోగారావు, కమల్, శేషాంక్ సింగ్, సన్ని, ఉడుత సంతోష్, రాంనాయక్, శ్రీనివాస్‌రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# ప్రజావాణి విన్నపాలను వెంటనే పరిష్కరించాలి

**మొదటి పేజీ తరువాయి :**తమ సమస్యలను నేరుగా మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... ప్రజల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారంలో జాప్యం జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో ముఖ్యంగా పారిశుధ్యం, రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీ సమస్యలు, ఆస్తి పన్ను సంబంధిత ఫిర్యాదులు అధికంగా అందినట్లు అధికారులు తెలిపారు. మేయర్ ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను ఓపికగా ఆలకించారు. పౌరులు తమ ఫిర్యాదులను ప్రజావాణికి నేరుగా వచ్చి విన్నవించినా, ఆన్ లైన్ పోర్టల్, మొబైల్ అప్లికేషన్ ద్వారా తమ సమస్యలను తెలియజేసిన అట్టి సమస్యలు కూడా ప్రాధాన్యతనిచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. హైదరాబాద్‌ను మరింత అభివృద్ధి చెందిన నగరంగా మార్చడానికి పౌరుల భాగస్వామ్యం అవసరమని ఆమె పునరుద్ఘాటించారు.ఈ సందర్భంగా కమీషనర్ ఆర్ వి కర్ణన్ మాటాడుతూ ప్రజావాణి లో వచ్చిన విన్నపాలను వేగవంతంగా పరిష్కారం చేయాలని ఆదేశించారు.ఆయా విభాగాల అధికారులు తమ కు శాఖ కు సంబంధించిన విన్నపాలను బాధ్యత వహించాలని అందుకుని వచ్చిన ప్రతి దరఖాస్తు విషయంలో పరిశీలన చేసి పరిష్కరించే దిశ గా చర్యలు తీసుకోవాలన్నారు.జాప్యం చేసిన వారి పై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 71 విన్నపాలు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 40, ట్యాక్స్ సెక్షన్ 9, శానిటేషన్, విజిలెన్స్ విభాగాలకు 4 చొప్పున, ఇంజనీరింగ్ విభాగం 3, ఫైనాన్స్, ఎస్టేట్, స్పోర్ట్స్, యు.బి.డి, సికింద్రాబాద్ జోన్, కూకట్ పల్లి జోన్, హౌసింగ్ విభాగాలకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందగా, ఫోన్ ఇన్ ద్వారా 4 ఫిర్యాదులు అందాయి. జిహెచ్‌ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 107 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 49, సికింద్రాబాద్ జోన్ లో 25, శేరిలింగంపల్లి జోన్ లో 13, ఎల్బీనగర్ జోన్ లో 10, చార్మినార్ జోన్ లో 9, ఖైరతాబాద్ జోన్ లో ఒక ఆర్జీ అందింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ లు వేణుగోపాల్, సత్యనారాయణ, రఘు ప్రసాద్, సిసిపి శ్రీనివాస్, విజిలెన్స్ అడిషనల్ ఎస్ పి శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ అడిషనల్ సి సి పి లు వెంకన్న, గంగాధర్, ప్రదీప్ రంజిత్, చీఫ్ మెడికల్ అధికారి డాక్టర్ పద్మజ, చీఫ్ వెటర్నరీ అధికారి డాక్టర్ అబ్దుల్ వకీల్, రెవెన్యూ జి సి వాణిశ్రీ డిప్యూటీ సి ఈ పనస రెడ్డి, హౌసింగ్ ఈ ఈ రాజేశ్వర రావు, ఏ ఈ బాలాజీ, ఎస్ ఎన్ డి పి డిప్యూటీ సి ఈ పి వి రావు, అసిస్టెంట్ అడ్వర్టైజ్మెంట్ ఆఫీసర్ మహమ్మద్ దుర్ధన భాను, ఆయా విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# దక్కన్ మానవ సేవాసమితికి అభినందనలు

### ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

సికింద్రాబాద్ మేజర్ న్యూస్ : మహంకాళి అమ్మవారి జాతరలో భక్తులకు దక్కన్ మానవ సేవాసమితి అందించే సేవలు అభినందనీయమని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం వెస్ట్ మారేడ్ పల్లి లోని తన కార్యాలయంలో దక్కన్ మానవ సేవాసమితి నూతన కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన కమిటీ కి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు శ్యామ్ రావ్, కార్య నిర్వాహక అధ్యక్షుడు రఘుమోహన్, కార్యదర్శి నర్సింగ్ రావు, కమల్ కుమార్ తదితరులు మరియు రాంగోపాల్ పేట డివిజన్ మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ గౌడ్, బీఆర్ఎస్ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.



## సున్నం చెరువు పరిరక్షణకు కఠిన చర్యలు తీసుకోవాలి

**మొదటి పేజీ తరువాయి :**చెరువు పరిరక్షణపై సీఎం చేసిన హామీలను గుర్తుచేశారు. అయినప్పటికీ ఇప్పటి వరకు అధికారులు చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు. భూకబ్జాదారుల పెట్రేగుతున్న ధోరణిపై ఆందోళన వ్యక్తం చేశారు.చెరువు ఎఫ్ టి ఎల్ పరిధిలో అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలని, ఇందుకు సంబంధించి జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ సీఈ, సైబరాబాద్ పోలీసు కమిషనర్‌లకు లేఖ రాశానని చెప్పారు. ఒకవైపు అసలైన ఆక్రమణదారులను వదిలేసి, మరోవైపు సీసీ సొసైటీ కట్టడాలపై చర్యలు తీసుకోవడం దారుణమన్నారు. చెరువు సరిహద్దులను నిర్ణయించకుండా చేపట్టిన అభివృద్ధి పనులు అన్యాయమని, గతంలో మట్టి పూడిక తవ్వించిన ఘటనను గుర్తుచేశారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం చెరువు ప్రాంతంలో అక్రమ నిర్మాణాలకు అవకాశం కల్పించారని ఆరోపించారు. చివరిగా చెరువులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని, అక్రమ కట్టడాలు కూల్చి, పాత ఫెన్సింగ్ ప్రకారం చెరువును యథాస్థితికి తీసుకురావాలని, భవిష్యత్తులో కూడా కబ్జాలకు అవకాశం లేకుండా పూర్తి స్థాయిలో పునరుద్ధరణ చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

## ఫుట్ పాత్ ఇలా... నడిచేది ఎలా...?

**మొదటి పేజీ తరువాయి :**

నడక మార్గాన ఇది దగ్గర దారి కావడంతో పాదచారులు మౌలాలి రైల్వే బ్రిడ్జి కింద నుం చి రాకపోకలు సాగిస్తుంటారు. అంతే కాదు ఉదయం, సాయంత్రం వేళల్లో మౌలాలి రైల్వే క్వార్టర్స్, ప్రశాంత్ నగర్, ఇసుక బావి, లాలా పేట, ఉప్పరిగూడ, రాజానగర్ పార్థీబస్తీ తది తర ప్రాంతాలకు చెందిన ప్రజలు వాకింగ్ చేస్తుంటారు. ఈ ఫుట్ పాత్ పై గత కొద్దిరోజు లుగా నరకిన చెట్ల కొమ్మలను అలాగే వదిలే సి పోవడంతో వాకర్స్ బిక్కుబిక్కుమంటూ రోడ్ మధ్యలోనే నడుస్తున్నారు. ఈ రోడ్డుపై నడుస్తున్న సమయంలో ఒక వేళ తమకు ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే దీనికి బాధ్యులు ఎవరు...? అని వాకర్స్ ప్రశ్నిస్తు న్నారు. అటు తార్నాక, లాలాపేట, ఇటు ఆనంద్ బాగ్, ఉప్పరిగూడ, ఈసీఐఎల్, మౌలాలి, హెచ్ బీ కాలనీల నుంచి వేగంగా దూసుకు వచ్చే వాహనాలతో ఈ రోడ్ పై పాదచారులు నడవాలన్నా, రోడ్ క్రాసింగ్ చేయాలన్నా ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని నడవాల్సిన దుస్థితి ఏర్పడింది. ముఖ్యంగా రాత్రి పూట ఈ రోడ్డు మీద ప్రయాణం అంటే పాదచారులు బిక్కుబిక్కు మంటూనే బతు కు జీవుడా అంటూ రోడ్డు క్రాసింగ్ చేస్తుంటా రు. పాదచారులు సౌకర్యార్థం ఏర్పాటు చేసి న ఫుట్ పాత్ లపైనే చెట్ల కొమ్మలు ఇలా నిర్ల క్ష్యంగా పడేసి,వాటిని తొలగించకుండా అలా గే వదిలి వేయయడంతో బాటసారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి తమ సిబ్బంది చేత నరకిన చెట్ల కొమ్మలను తొలగించాలని వాకర్స్ కోరుతున్నారు

## టిజిఈడబ్ల్యుఐడిసి ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ మహ్మద్ షఫీమియాన్ ఉద్యోగ విరమణ




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టిజిఈడబ్ల్యుఐడిసి హైదరాబాద్ జిల్లా ఏగ్జిక్యూటీవ్ ఇంజినీర్ మహ్మద్ షఫీమియాన్ సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని కార్యాలయంలో ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ప్రత్యేకంగా ఉద్యోగ విరమణ చేసిన ఈ.ఈ. మహ్మద్ షఫీమియాన్‌ను శాలువాకప్పి,ఘనంగా సత్కరించి మెమోంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ముకుందరెడ్డి, కదిరవన్ పి,ఇన్‌ఛార్జ్ డి.ఆర్.ఓ. డి. శ్రీధర్,ఆర్డీవోలు కె. రామకృష్ణ, పి. సాయిరాంతోపాటు జిల్లా అధికారులు,ఏగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మహ్మద్ షఫీమియాన్ 1986లో ఏ.ఈ.ఈ.గా విధుల్లోచేరి,అంచెలంచేలుగా ఈ.ఈ. స్థాయికి ఏదిగారు. హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో ఆయన ప్రత్యేకంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించేందుకుగాను ప్రత్యేకంగా అమ్మ ఆదర్శ పాఠశాలలు,మన ఊరు- మన బడి వంటి కార్యక్రమాల్లో ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి, సకాలంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు తనవంతు పూర్తి కృషి చేశారు.

# అగర్వాల్ సమాజ్ నూతన అధ్యక్షులుగా అనిరుధ్ గుప్తా ఎన్నిక

- ఓరాహోరీగా సాగిన అగర్వాల్ సమాజ్ ఎన్నికల్లో టీమ్ ఏకె అభ్యర్థులందరూ విజయం

- సామాజిక సంక్షేమ పనిని దృఢ సంకల్పంతో నిర్వహిస్తాం - నూతన అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా వెల్లడి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అగర్వాల్ సమాజ్ తెలంగాణ ఎన్నికలు హైదరాబాద్ నగరంలో ఓరాహోరీగా జరిగాయి. సమాజ్ హిట్ ప్యానెల్ అభ్యర్థులను చిత్తుగా ఓడించి సమాజ్ టీమ్ ఏకె అభ్యర్థులు అందరు ఘన విజయం సాధించారు. నూతన అధ్యక్షులుగా అనిరుధ్ గుప్తా, ఉపాధ్యక్షులుగా రూపేష్ అగర్వాల్, ప్రధాన కార్యదర్శిగా వికాస్ కుమార్ కేశన్, సంయుక్త కార్యదర్శిగా డాక్టర్ సీమా జైన్, కోశాధికారిగా అచల్ గుప్తా ఎన్నికైనట్లు అగర్వాల్ సమాజ్ ఎన్నికల అధికారి డాక్టర్ మోహన్ గుప్తా ప్రకటించారు. గెలుపొందిన అభ్యర్థులందరిని టీమ్ ఏకె సభ్యులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు అనిరుధ్ గుప్తా మాట్లాడుతూ.. మహారాజా అగ్రసేన్ జీ ఆదర్శాలు మరియు సూత్రాలను అనుసరిస్తూ సామాజిక సంక్షేమ పనిని దృఢ సంకల్పంతో నిర్వహిస్తామని తెలిపారు. సాంస్కృతిక వారసత్వం మరియు దాతృత్వానికి మరోపేరైనా అగర్వాల్ సమాజాన్ని బలోపితం చేయడంతోపాటు సమాజంలో సోదరభావం మరియు స్నేహ భావాన్ని పెంపొందించడం లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ధార్మిక, విద్యా వ్యాప్తి, సామాజిక సమానత్వం కోసం అగర్వాల్ సమాజ్ తెలంగాణ ద్వారా సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

# అలవాట్లు మనల్ని నిర్మించడంలో సహాయపడతాయి: డాక్టర్స్ డే నివాళి

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: మనమందరం వీటిని వైద్యుల నుండి విన్నాము – కొన్నిసార్లు చిరునవ్వుతో,కొన్నిసార్లు ఆందోళనతో, కానీ ఎల్లప్పుడూ జాగ్రత్తగా. సంవత్సరాలు గడిచేకొద్దీ,ఆ సలహా అలవాటుగా మారుతుంది. ఈ వైద్యుల దినోత్సవం నాడు, మనకు కేవలం ప్రిస్క్రిప్షన్లు మాత్రమే ఇచ్చిన వారిని జరుపుకుందాం. వారు మనకు జీవించడానికి మంచి మార్గాలను ఇచ్చారు. వారు కేవలం చికిత్స చేయరు.వారు బోధిస్తారు. వారు మనకు నేర్పించే మొదటి విషయాలలో ఒకటి? మీ నోటిని జాగ్రత్తగా చూసుకోండి. ఎందుకంటే నోటి ఆరోగ్యం అంటే దంతాల గురించి మాత్రమే కాదు – ఇది గుండె ఆరోగ్యం, రోగనిరోధక శక్తి మొత్తం శ్రేయస్సు గురించి. నిజానికి, నేడు ఎక్కువ మంది వైద్యులు నోటిలో చాలా పెద్ద ఆరోగ్య సమస్యలు మొదట కనిపిస్తాయని నొక్కి చెబుతున్నారు. రోజువారీ సంరక్షణ రోజువారీ రక్షణగా మారినప్పుడు. రోజుకు రెండుసార్లు బాగా బ్రష్ చేసుకోవడం చాలా సులభం అనిపించవచ్చు – కానీ ఇది మన దగ్గర ఉన్న అత్యంత ప్రభావవంత మైన నివారణ సాధనాల్లో ఒకటి వైద్యులు తరచుగా శుభ్రపరచడమే కాకుండా, సురక్షితమైన ప్రభావవంతమైన టూత్‌పేస్ట్‌ను ఎంచుకోవాలని సిఫార్సు చేస్తారు. అక్కడే విశ్వసనీయమైన, ఆయుర్వేద ఆధారిత పరిష్కారాలు వస్తాయి. లవంగం, తోమర్ ఘంతి వంటి సాంప్రదాయ ఆయుర్వేద పదార్థాలతో సమృద్ధిగా ఉన్న డాబర్ రెడ్ పేస్ట్ వంటి టూత్‌పేస్ట్‌లు ప్రకృతి శక్తి శాస్త్రీయ మద్దతు యొక్క పరిపూర్ణ మిశ్రమాన్ని అంది స్తాయి. ఇది వైద్యపరంగా కూడా నిరూపించబడింది. దాని సమర్థత కోసం ఇండి యన్ డెంటల్ అసోసియేషన్ యొక్క అంగీకార ముద్రను గర్వంగా కలిగి ఉంది. కాబట్టి, మీరు ప్రతిసారీ బ్రష్ చేస్తున్నప్పుడు, మీరు మీ దంతాలను శుభ్రం చేసుకోవడం మాత్రమే కాదు – మీరు డాక్టర్ యొక్క అత్యంత కాలానుగుణమైన సలహాను పాటిస్తున్నారు: దాన్ని సరిదిద్దాల్సిన అవసరం రాకముందే మీ ఆరోగ్యాన్ని కాపాడుకోండి. మన అలవాట్ల యొక్క నిజమైన హీరోలు ఇక్కడ ఉన్నారు. వారు ఎల్లప్పుడూ నిలబడి ప్రశంసలు పొందకపోవచ్చు. కానీ వారు మనం ఎత్తుగా నిలబడటానికి మరియు ఎక్కువ కాలం జీవించడానికి కారణం. ఈ డాక్టర్స్ డే నాడు, మేము మిమ్మల్ని నివారణల కోసం మాత్రమే కాకుండా, సంరక్షణ కోసం కూడా గౌరవిస్తాము. మీరు మాకు సహాయపడిన అలవాట్ల కోసం. మీరు మాకు సహాయపడిన ఆరోగ్యం కోసం.




# ధర్మపురి శేషప్ప కవి మహనీయ కవి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అన్ని కాలాలకు వర్తించే అద్భుతమైన పద్యాలతో తెలుగు శతకాలకే మకుటాయమానమైన శతకాలు అందించిన శేషప్ప కవి మహనీయ కవి తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణాచారి అన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో జరిగిన శేషప్పకవి జీవితము– సాహిత్యము సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పండితులకు, పామరులకు అర్థమయ్యే విధంగా సామాజిక అంశాలు ప్రతిబింబించేలా పద్యాలు రాసిన శేషప్పకవిని గురించి యువత అధ్యయనం చేయాలని సూచించారు.పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య అధ్యక్షతన జరిగిన సదస్సులో ప్రముఖ చరిత్ర పరిశోధకుడు, పండితుడు డాక్టర్ సంగనభట్ల నరసయ్య శేషప్పకవి రచించిన శతకాల గురించి,జీవితాన్ని గురించి ధర్మపురి నరసింహస్వామి క్షేత్రాన్ని గురించి అద్భుతంగా వివరించారు. అనేక ప్రస్తావనలను ముఖ్యంగా శేషప్పకవి పద్యాలలోని వర్ణనలను బట్టి శేషప్పకవి సుమారు 200 సంవత్సరాల నాటి వాడని వివరించారు.శేషప్ప కవి రచించిన నరహరి శతకం, నృకేసరి శతకం, నరసింహ శతకం పద్యాల సాహిత్య విశేషాలను వివరించారు.డాక్టర్ చెన్నయ్య అధ్యక్షో పన్యాసం చేస్తూ శేషప్పకవి శతకాలతోపాటు వాల్మీకి రామాయణ శైలిలో ధర్మపురి రామాయణ యక్షగానాన్ని కూడా రచించారని తెలిపారు.శేషప్పకవి జీవితము, సాహిత్యం పై పరిషత్తు నిర్వహించిన వ్యాసరచన పోటీ విజేతలకు ఈ సందర్భంగా రమణాచారి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. హైదరాబాద్ కు చెందిన బరూరు లక్ష్మీ ఆశ్రిత 4000 రూపాయల ప్రథమ బహుమతిని, వీరనారి చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయ విద్యార్థి యు.అంజలి 3000 రూపాయల ద్వితీయ బహుమతిని, జనగామకు చెందిన చిలివేరు చందు 2000 రూపాయల తృతీయ బహుమతిని అందుకున్నారు. ఈ చందన, చిందం రమేష్, దుర్గం సైదులు, కళ్యేతి మాధురి,గాండ్ల నిరోష, ఎన్ నందిని, జి.మౌనిక, కే. సంధ్యారాణి వెయ్యి రూపాయల ప్రత్యేక బహుమతి అందుకున్నారు. సమన్వయకర్త డాక్టర్ తిరునగరి శరత్ చంద్ర కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మాట తప్పని, మడమ తిప్పని మన ఎమ్మెల్యే తలసాని శీనన్న : అత్తిలి అరుణ శ్రీనివాస్ గౌడ్

సికింద్రాబాద్ మేజర్ న్యూస్ : జూన్ నెల 20వ తేదీన నల్లగుట్ట ఓల్డ్ గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్‌లో డిజిటల్ క్లాస్‌రూమ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే తలసని శ్రీనివాస్ యాదవ్ ను విద్యార్థులు స్పోర్ట్స్ కిట్లు కావాలని అభ్యర్థించారు. వారి కోరిక మేరకు, ఈ రోజు అత్తిలి అరుణ శ్రీనివాస్ గౌడ్ డివిజన్ నాయకులతో కలిసి క్రికెట్ కిట్, క్యారంబోర్డ్, బాస్కెట్బాల్ కిట్, టెన్నిస్ బాల్ కిట్, ఫుట్‌బాల్ కిట్, షటిల్ బ్యాట్ కిట్, రబ్బర్ బాల్ కిట్‌లను విద్యార్థులకు అందజేశారు.





## హైదరాబాద్ జిల్లా సర్వే అండ్ ల్యాండ్స్ రికార్డ్స్ ఇన్‌స్పెక్టర్ డి. అనంతరెడ్డి ఉద్యోగ విరమణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జిల్లా కలెక్టరేట్‌లోని కార్యాలయంలోగల హైదరాబాద్ జిల్లా సర్వే అండ్ ల్యాండ్స్ రికార్డ్స్ కార్యాలయంలో సర్వే ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన డి. అనంత్‌రెడ్డి సోమవారం కార్యాలయంలో ఉద్యోగ విరమణ గావించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ప్రత్యేకంగా పదవి విరమణ చేసిన ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే డి. అనంతరెడ్డిని ప్రత్యేకంగా శాలువాకప్పి,ఘనంగా సత్కరించి మెమోంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ముకుందరెడ్డి, కదిరవన్ పి, ఇన్‌ఛార్జీ డి.ఆర్.ఓ. డి.శ్రీధర్,హైదరాబాద్,సికింద్రాబాద్,ఆర్డీవోలు కె. రామకృష్ణ, పి. సాయిరాం,హైదరాబాద్ జిల్లా సర్వే అధికారి వి. శ్రీరామ్,డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లు,మండల సర్వేయర్లు,కార్యాలయ సిబ్బందితోపాటు జిల్లా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో పదవీ విరమణ చేసిన అధికార సిబ్బందిని సత్కరించిన నగర పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ సిటీ పోలీస్ కమీషనరేట్ పరిధిలో సోమవారం 73 మంది పదవి విరమణ చేశారు. వారిలో 1 ఏ.సి.పి.,31 మంది ఎస్.ఐ.లు,30 మంది ఏ.ఎస్.ఐ.లు,8మంది హెచ్.సి.లు, ఇద్దరు పి.సి.లు,ఒక ఎల్.జి.ఈ.లు ఉన్నారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో ప్రత్యేకంగా నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ఆధ్వర్యంలో పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ప్రత్యేకంగా పదవి విరమణ చేసిన వారికి శాలువాకప్పి ఘనంగా సత్కరించి, మెమోంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమీషనర్ పరిమళ హానా నూతన్,స్పెషల్ బ్రాంచ్ డి.సి.పి.కె. అపూర్వరావు,జూనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఇస్మాయిల్, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు శంకర్‌రెడ్డి,సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ పుట్టినరోజు వేడుకలు




సీతాఫలమండి, మేజర్ న్యూస్: శనివారం సికింద్రాబాద్ నియోజ కవర్గం సీతాఫలమండి మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌లో కంటెస్టెడ్ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జి ఆదం సంతోష్ కుమార్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంతోష్ ముందుగా మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. మాజీ మంత్రి చిన్నారెడ్డి, వి. హనుమంత్ రావు, మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే శ్రీ గణేష్, నాగులూరి సాయిబాబా, నవీన్ యాదవ్, ఆదం సంతోష్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆదం సంతోష్ మాట్లాడుతూ పేద సామాన్య మధ్యతరగతి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే ఇందిరమ్మ రాజ్యంలోని ఏర్పడిన ప్రజా ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదం ఉమాదేవి, ఆదం సృజన కుమార్, అనిల్ కుమార్, షకీల్, వహీద్ తదితరులు పాల్గొన్నారు.



# దేవరకద్ర అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రికి ధన్యవాదాలు

- గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఏనాడు పట్టించుకోని వైనం
- నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు
- బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు సోమవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో జేఏసీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. దేవరకద్ర నియోజకవర్గం 16 ఏళ్ల కిందట ఏర్పడినప్పటికీ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో దేవరకద్రను మరింతగా గాలికొదిలేశారన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక అభివృద్ధిలో పరుగులు పెడుతుందన్నారు. పేదల తిరుపతిగా పేరుగాంచిన కురుమూర్తి స్వామి ఆలయ కోసం రూ.110 కోట్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి రూ. 200 కోట్లు మంజూరు చేశారన్నారు. దేవరకద్రలో 100 పడకల ఆసుపత్రి, కొత్తకోటలో 50 పడకల ఆసుపత్రి మంజూరుతో పాటు డిగ్రీ కళాశాల కూడా మంజూరు చేశారన్నారు. తాజాగా దేవరకద్రకు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. త్వరలో నియోజవర్గ కేంద్రానికి ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంతో పాటు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కూడా రాబోతున్నాయని తెలిపారు. కొత్తకోటలో డిగ్రీ కళాశాలతో పాటు అన్ని మండల కేంద్రాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మహబూబ్ నగర్ జిల్లాకు ట్రిబుల్ ఐటి మంజూరు చేసి ముఖ్యమంత్రికి ఈ ప్రాంతంపై తన మక్కువను చాటారన్నారు. సీఎం ప్రత్యేక చొరవతో... ఎమ్మెల్యే కృషితో బ్రహ్మోస్ క్షిపణి తయారీ యూనిట్ కూడా దేవరకద్రలో ఏర్పాటు చేయబోతున్నారని తెలిపారు. గత పదేళ్లలో పేదలకు రేషన్ కార్డులు, ఇండ్లు ఇవ్వకుండా కెసిఆర్ మోసం చేస్తే...అధికారం లోకి వచ్చిన వెంటనే పేదలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి వనపర్తి జిల్లా అధ్యక్షులు గూడూషా, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోటూరి రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులు రేనట్ల మల్లేష్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు ధర్మేంద్ర సాగర్, దివాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడుగా పుట్టం పురుషోత్తం రావు ఎన్నిక



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్రం ఎన్నికల్లో సర్దార్ పుట్ట పురుషోత్తం రావు ఘన విజ యం సాధించారు. ఆదివారం నెక్లెస్ రోడ్ లోని జలవిహార్ లో జరిగిన ఎన్నికల్లో అధ్య క్షులుగా పుట్టం పురుషోత్తం రావు, వాసాల వెంకటేశ్వర్లు పోటీ చేయగా, పుట్ట పురుషో త్తం రావు 543 ఓట్ల భారీ మెజారిటీ తో ఘన విజయం సాధించారు. మొత్తం 717 ఓట్లు పోలవగా, ఇందులో పుట్టం పురుషోత్తం 630 ఓట్లు సాధించారు. వాసాల వెంకటేశ్వ ర్లుకు 87 ఓట్లు లభించాయి. ప్రధాన కార్య దర్శిగా పెద్ది పెంటయ్య, మున్నూరు జయ పాల్ రెడ్డి పోటీ పడగా పెద్ద పెంటయ్య 447 ఓట్లు సాధించగా మున్నూరు జయపాల్ రెడ్డి 256 ఓట్లు దక్కాయి. కోశాధికారిగా సత్యనా రాయణ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సంద ర్భంగా పార్లమెంట్ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర మాట్లాడుతూ.. ఈ సంఘం బైలాసును ఎంతో ఉన్నతంగా రాయగలిగామని, బైలాస్ అనుసరించి ఎన్నికలు నిర్వహించామని తెలి పారు. ఈ కార్యక్రమంలో అపెక్స్ కమిటీ సభ్యులు విట్టల్, కనకయ్య పాల్గొనగా మాజీ ఎమ్మెల్యేలు జోగు రామన్న నన్నపనేని నరేం దర్, రాష్ట్రం నుంచి వచ్చిన వివిధ సంఘాల అధ్యక్షులు, ఓటర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎన్నికల ప్రధాన అధికారిగా జెడి లక్ష్మీనారా యణ వ్యవహరించారు. రంగశెట్టి మంగబా బు, కర్ర నాగేంద్రబాబు సహాయకులుగా వ్యవ హరించారు. ఎన్నికల కమిటీకి సహాయకు లుగా లవంగాల అనిల్ కుమార్ వ్యవహరిం చారు. ఈ కార్యక్రమంలో మీసాల చంద్రయ్య, మంగళారపు లక్ష్మణ్, చల్లా హరిశంకర్, బుక్కా వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన సర్దార్ పుట్ట పురుషోత్తం రావును మౌలాలి డివిజన్ కు చెందిన సీనియర్ నేత, తెలంగాణ ఉద్యమకారుడు తోట నాగేష్ కలిసి అభినందనలు తెలియజేశారు

## నిరుపేదల పెన్నిధి సీఎం సహాయ నిధి : మాజీ డిప్యూటీ మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిరుపేదల పెన్నిధి సీఎం సహాయ నిధి అని, ఆపత్కాలంలో ఎంతో మంది నిరుపేదలకు ఆపన్నహస్తంగా ముఖ్యమంత్రి సహాయనిధి నిలిచిందని మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. సోమవారం నిజాంపేట్ లోని డిప్యూటీ మేయర్ కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మంజూరు చేయించిన రూ.43,500 విలువగల సీఎం సహాయనిధి చెక్కును లబ్ధిదారుడు ఎన్. అనిల్ కుమార్ కు మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యానికి గురై పలు దవాఖానాల్లో చికిత్స పొందుతున్న అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సాయం అందజేస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ముఖ్య మంత్రి సహాయ నిధి ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ప్రత్యేక పుణ్యకాలం శ్రీ వారహి అమ్మవారి ఆషాఢ గుప్త నవరాత్రులు : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఆషాఢ మాసం ప్రారం భంలో జరిగే వారాహి నవరాత్రులు భక్తులకు ప్రత్యేక పుణ్యకాలంగా గుర్తింపు పొందుతున్నాయని, శ్రీ వారాహి దేవిని తొమ్మిది రోజుల పాటు పూజించే ఈ నవరాత్రులు శరన్నవరాత్రుల తరహాలోనే భక్తులు తమ శక్తి కొలది అమ్మవారి పూజిం చుకుంటారని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని మహాదేవపురం, షిరిడిహిల్స్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ హర్షిత్ మహారాజ్ గురూజీ ఆధ్వర్యంలో శ్రీ వారహి అమ్మవారి ఆషాడ గుప్త నవరాత్రుల సందర్భంగా పంచబలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ శ్రీ వారహి అమ్మవారికి హారతి సమర్పించారు. ఈ కార్యక్రమంలో సాధనంద గౌడ్, బుచ్చిరెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్, వెంకట్ రెడ్డి, షిరిడిహిల్స్ కాలనీ ప్రెసిడెంట్ రమేష్, ప్రధాన కార్యదర్శి సత్య, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ పురస్కారం పొందిన ఎల్బీనగర్ వాసి




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : హైదరాబాద్ నగరంలోని ఎల్‌బీ నగర్‌కు చెందిన నరోత్తం కుమార్‌కు అరుదైన గౌరవం దక్కింది. ముంబయిలో స్థాపితమైన ఒక ప్రముఖ సంస్థ ఆధ్వర్యంలో విదేశీ భూమి దుబాయ్‌లో నిర్వహించిన మహాసభలో నరోత్తం కుమార్‌కు "అంతర్జాతీయ ప్రతిభా ప్రాతినిధ్య పురస్కారం" ప్రదానం చేయడం విశేషం. వివిధ దేశాల నుంచి అనేకమంది ప్రతినిధులు హాజరైన ఈ కార్యక్రమంలో భారతదేశం నుంచి ఏకైకంగా నరోత్తం కుమార్ ఎంపిక కావడం గర్వించదగిన విషయం. తన కృషితో, సేవా దృక్పథంతో, సామాజిక రంగంలో చేసిన విశిష్ట పాత్రను గుర్తించి ఆయన్ని ఈ గౌరవానికి ఎంపిక చేసినట్లు కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. అనేక మేధావులు, పరిశీలకుల సమీక్షల అనంతరం ఈ గుర్తింపు లభించినదిగా పేర్కొన్నారు. తిరిగి స్వదేశానికి చేరుకున్న నరోత్తం కుమార్‌కు హైదరాబాద్‌లో బ్రహ్మశ్రీ రామకృష్ణ చార్యుల వారి ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సభలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడిన నరోత్తం కుమార్ మాట్లాడుతూ "ఇది నాది ఒంటరిగా సాధించిన గెలుపు కాదు. ఇది నా కుటుంబం, మిత్రులు, గురువులు అందరి ఆశీర్వాద ఫలితం. ఈ గౌరవం వల్ల నా భాద్యతలు మరింత పెరిగాయి. దేశానికీ, రాష్ట్రానికీ మంచి పేరు తీసుకురావడమే నా లక్ష్యం." అని భావోద్వేగంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, వివిధ రంగాలకు చెందిన వ్యక్తులు పాల్గొని అభినందనలు తెలిపారు. యువతకు ఇది ఆదర్శంగా నిలుస్తుందని, ప్రతిభకు దేశాల మధ్య భేదాలు ఉండవని ఈ పురస్కారం మరోసారి రుజువు చేసిందని పలువురు వ్యాఖ్యానించారు.

## గీతంలో జాతీయ గణాంక దినోత్సవం

### ముఖ్య అతిథిగా హాజరై 'గణాంక ఆలోచన'పై ఉపన్యసించిన డాక్టర్ సీ.ఆర్.రావు




హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని గణితం,గణాంక విభాగం ఆధ్వర్యంలో జాతీయ గణాంక దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. భారతీయ గణాంకాల పితామహుడిగా పరిగణించబడే దార్శనికుడు ప్రొఫెసర్ ప్రశాంత చంద్ర మహాలనో బిస్ జయంతిని పురస్కరించుకుని దీనిని ఏర్పాటు చేశారు. '75 సంవత్సరాల జాతీయ నమూనా సర్వే' ఇతివృత్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం పూర్వ ఆచార్యుడు ప్రొఫెసర్ చిల్లరిగే రాఘవేంద్రరావు ముఖ్య అతిథిగా హాజరై 'గణాంక ఆలోచన' అనే అంశంపై ఆన్ లైన్ ఉపన్యాసం ఇచ్చారు. వాస్తవ ప్రపంచ అనిశ్చితులు,సంక్లిష్టతలను పరిష్కరించడంలో గణాంక విధానాల కీలక పాత్రను ఆయన ప్రస్తావించారు. సంభవించబోయే అస్పష్టత, అప్పటికే ఉన్న అస్పష్టత వంటి వివిధ రకాల అనిశ్చితుల గురించి ప్రొఫెసర్ రావు విశదీకరించారు. సైద్ధాంతికపరంగా, ఆచరణాత్మకం గా నిర్ణయాలు తీసుకోవడంలో గణాంక ఉజ్జాయింపులు ఎలా సహాయ పడతాయో వివరించారు. సంక్లిష్టమైన గణాంక సవాళ్లను పరిష్కరించడంలో హైబ్రిడ్ పద్ధతుల విలువను కూడా ఆయన ప్రస్తావించారు. తొలుత, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ డి.మల్లికార్జునరెడ్డి ముఖ్య అతిథిని పరిచయం చేయడంతో ప్రారంభమైన ఈ కార్యక్రమం,డాక్టర్ అనిల్ కుమార్ వందన సమర్పణతో ముగిసింది. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, కార్యక్రమ నిర్వాహకుడు ప్రొఫెసర్ బి.ఎం.నాయుడు, విద్యార్థి సమన్వయకర్తలు ఎం.సహస్రదీప,జి.సుష్మిక తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సమగ్ర సాంస్కృతిక పాలసీని ప్రభుత్వం ప్రకటించాలి

## రాష్ట్రస్థాయి కవులు, కళకారుల సదస్సులో పలువురు వక్తలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : మనిషి జీవన విధానం, ఆలోచనలు, ఆచారాలు, అలవాట్లు, కట్టుబాట్లు ,మతం, సంప్రదాయాలు కళా సాహిత్యాలు, భాషా అన్ని అంశాల సమగ్ర స్వరూపమే సంస్కృతి అని, దీనిని చాటి చెప్పేందుకు సమగ్ర సాంస్కృతికి పాలసీని ప్రభుత్వం ప్రకటించాలని పలువురు వక్తలు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్ లోని దేశోద్ధరక్ భవన్‌లో సమగ్ర సాంస్కృతిక విధానం ప్రకటించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రస్థాయి కవులు, కళకారుల సదస్సును నిర్వంచారు. తెలంగాణ ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కె.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు ముఖ్యఅతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు, ఎంఎల్‌సి ప్రొఫెసర్ కోదండరామ్, ఇప్టా సీనియర్ నాయకులు కందిమళ్ల ప్రతాపరెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాస రావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, కలవేణి శంకర్, ఇటి నరసింహా, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ్మా, ఉపాధ్యక్షులు ఉప్పలయ్య, లక్ష్మీనారాయణ, అరసం కార్యదర్శి రాపోలు సుదర్శన్, నేతలు కెవిఎల్, నళిని, కాంగ్రెస్ సాంస్కృతిక శాఖ రాష్ట్ర అధ్యక్షులు చక్రల రఘు హాజరయ్యారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. సమాజం మరింత వెలుగు రేఖల వైపుతీసుకువెళ్లడమే లక్ష్యంగా తెలంగాణ ప్రజన్యాటమండలి పని చేయాలన్నారు. 1943లో ముంబాయిలో ఆవిర్భావించిన ఇప్టా నాటి నుంచి నేటి వరకు కళలు, కళల కోసం కాదు ప్రజల కోసమనే నినాదంతో సమాజాన్నిసరైన మార్గంలో నడిపించేందకు కృషి చేస్తోందన్నారు. కార్లర్ మార్క్, లెనిన్ కాలంలో నుంచే పోరాటం కొనసాగుతోందని, దానిని కొనసాగింపుగా తెలంగాణ ప్రజానాట్యమండలి ముందుకు తీసుకువెళ్లుతోందన్నారు. ప్రజల కష్టాలోనుంచే పుట్టినవే ప్రజా కళలన్ని ఆ కళాల ద్వారా ప్రజల కష్టాలను ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లడం కూడ సాంస్కృతిలో ఓ భాగమన్నారు. ప్రొ. కోదండరామ్ మాట్లాడుతూ .. భావ వ్యాప్తిలో సాంస్కృతిక రంగానిదే కీలక పాత్ర అన్నారు. ప్రజలను జాగృతి చేయడంలో ప్రజానాట్య మండలి నాటి నుంచి కీలక పాత్ర పోషించిందని, దానిని ఆదేవిధంగా కొనసాగించాలని సూచించారు. కందిమళ్ల ప్రతాపరెడ్డి మాట్లాడుతూ, దేశంలో సాంస్కృతిక విధానం ఉండాలని ఎప్పటీ నుంచో ఇప్టా పోరాడుతోదని, రాష్ట్రంలో కూడ ఈ విధానం కోసం తెలంగాణ ప్రజానాట్యమండలినడుం బిగించడం శుభపరిణామన్నారు. రాష్ట్రంలో సమగ్ర సాంస్కృతిక విధానం ప్రకటించాలని వివిధ కళా రంగాలకు చెందిన కళాకారులకు అన్ని సంక్షేమ పథకాలను లింక్ చేస్తూ ప్రత్యేక గుర్తింపు కార్డులను జారీ చేయాలని తదితర అంశాలతో తీర్మానాన్ని తెలంగాణ ప్రజా నాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె ప్రవేశపెట్టగా రాష్ట్ర సదస్సు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ వినతి పత్రాన్ని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి అందజేయనున్నట్లు పల్లె నర్సింహ్మా తెలిపారు.

# ‘యాదవులకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి’

## ధర్నాచౌక్‌లో యాదవుల సత్యాగ్రహ దీక్ష





ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ధర్నా చౌక్‌లో యాదవుల సత్యాగ్రహ దీక్ష జరిగింది.యాదవసామాజిక వర్గంలోని అన్ని సంఘాల నేతలు ఐక్యంగా ఈ దీక్షలో పార్టీలకతీతంగా కూడా పాల్గొని సంఘీభావం తెలిపారు.రాష్ట్ర మంత్రివర్గంలో యాదవ్‌లకు మంత్రి పదవి ఇవ్వాలని ,యాదవ్ కార్పొరేషన్ ఏర్పాటుచేయాలని ,నిధులు, విధులు కెటాయించాలని కోరారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో యాదవ్‌లకు జనాభాదామాషా ప్రకారం ప్రాధాన్యత ఇవ్వాలని యాదవ్ సంఘాల నేతలు కోరారు.ఎన్ని గ్రూపులు ఉన్నా ప్రభుత్వం నుండి సంక్షేమ ఫలాలు,హక్కులు సాధించుకునే క్రమంలో యాదవ్ సంఘాలు ఐక్యంగా నిలవాలనికోరారు.కామన్ ఎజెండాపై పోరుకు పార్టీలకతీతంగా యాదవ్‌లు ముందుకురావాలని కోరారు.క్షేత్రస్థాయిలో యాదవ సామాజిక వర్గాల సంక్షేమానికి నేతలు కృషచేసినపుడే యాదవ సామాజిక వర్గాల మద్దతు నేతలకు ఉంటుందని నేతలు అభిప్రాయపడ్డారు.గ్రామాల్లోనూ నిర్మాణం జరగాలని నేతలుకోరారు.గొల్లకురుమలు కల్సిపనిచేయాలని,యాదవ్‌ల సామాజిక వర్గాల ఉపకులాలు ఐక్యంగా ఉండాలని కోరారు.సోష ల్ మీడియా ద్వారా యాదవ్ యువకులు వ్యవస్థ బలోపేతానికి కృషిచేయాలని,ప్రచారం చేయాలని కోరారు.పొలిటికల్ అకాడమీ ద్వారా యాదవుల రాజ్యాధికార ఆకాంక్షలను సాకరం చేసుకునేందుకు ఓ వేదికను ఏర్పాటు చేసామని గడ్డం శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.ఢిల్లీలో కూడా ధర్నా చేయనున్నట్లు యాదవసంఘాల నేతలు పాల్గొన్నారు.సీఎం బీసీల ,యాదవ్‌ల వ్యతిరేకి నేతలు ఆగ్రహం వ్యక్తం చేసారు.ఈ ధర్నారు రాజారాం యాదవ్(బీసీ జనసభ) ,అయిలబోయిన రమేశ్‌యాదవ్(అఖిల భారత యాదవ మహాసభ జాతీయ కార్యదర్శి)లు సమన్వయం చేసారు.మేకల రాములు యాదవ్,కొక్కు దేవేందర్ యాదవ్,గుడిగె శ్రీనివాస్‌యాదవ్, చిలుకల శ్రీనివాస్ యాదవ్, రవీంద్రయాదవ్, సింహయాదవ్,శ్రీకాంత్ యాదవ్,అశోక్ యాదవ్,చంద్రశేఖర్,రమేశ్(ఓయూ) ,మేకల లలిత, బత్తుల వరలక్ష్మి,అన్నపూర్ణ యాదవ్, మంజుల యాదవ్,గోవర్ధన్,రాములుయాదవ్‌హైదరాబాద్,రంగారెడ్డి,మెదక్,కామారెడ్డి, కాటం నర్సింహాయాదవ్,మల్లేశ్ యాదవ్,సూర్యప్రకాశ్(బెల్లిలలితప్రజాగాయని కుమారుడు),దూదిమెట్ల బాలరాజు యాదవ్,గడ్డం శ్రీనివాస్ యాదవ్(హైదరాబాద్ గ్రంథాలయ సంస్థ పూర్వ అధ్యక్షుడు),ముచ్చర్ల శ్రీనివాస్ యాదవ్,మహేందర్ యాదవ్,శ్రీకృష్ణ భారతీయ యువసేవాసమితి-రాజేవ్ యాదవ్, దుర్గేశ్‌యాదవ్,లక్ష్మీకాంత్ యాదవ్, లోడంగి గోవర్ధన్(అఖిలభారత యాదవ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి),కూరాకుల నాగభూషణం,సుందర్‌రాజు యాదవ్,సుధాకర్ యాదవ్‌లు పాల్గొన్నారు. నల్గొండ, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్ నుండి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.బీసీలకు 42శాతం రిజర్వేషన్ ను స్థానిక సంస్థల్లో అమలు చేయాలని నేతలు కోరారు. 40లక్షలకు పైగా ఉన్నయాదవులకు రాజకీయంగా ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేసారు.జనాభా దామాషా ప్రకారం యాదవులకు మంత్రిపదవులు, నామినేటెడ్‌పదవులు ఇవ్వాలని నేతలు ముక్తకంఠంగా కోరారు.

# వాటర్, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలి : బీఆర్ఎస్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మౌలాలి డివిజన్ పరిధిలోని కేసీఆర్ బస్తీ, నానాహిల్స్ కాలనీలలో బూస్టర్ ఏర్పాటు చేసి నీటి సరఫ రా మెరుగు పరచాలని బీఆర్ఎస్ సీనియర్ నేతలు మహ్మద్ ఉస్మాన్, వంశీ ముదిరాజ్ కోరారు. ఈ మేరకు సోమవారం వారు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు సైనిక్ పురి జలమండలి కార్యాలయంలో జీఎం సునీల్, డీజీఎం అర్పి త, ఏఇ నవీన్ లను కలిసి వినతిపత్రం సమ ర్పించారు. ఈ సందర్భంగా మహ్మద్ ఉస్మాన్, వంశీ ముదిరాజ్ మాట్లాడుతూ...మౌలాలి డివిజన్ లోని అనేక కాలనీలు, బస్తీలలో డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని, ప్రజల ఇబ్బందులను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి జల మండలి జీఎం సునీల్ సానుకూలంగా స్పం దించారని, త్వరలోనే ఆయా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని వారు తెలి పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకు లు మారుతి ప్రసాద్, బాలస్వామి, స్వామి, కాలనీవాసులు ఇబ్రహీం, అఫ్రోజ్, జియా, అతీక్ తదితరులు పాల్గొన్నారు.

# పార్కులను ఆధునీకరిస్తాం

## ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి





ఎల్బీనగర్, మేజర్ న్యూస్: పార్కులను ఆధునికీకరణ చేస్తామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. సోమవారం ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని మాన్సూరాబాద్ డివిజన్ అనిత నగర్ లో మార్నింగ్ వాక్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను ప్రస్తావించారు. దానిలో భాగంగా కాలనీ లో ఉన్న పార్కులను ఆధునికీకరణ, బి.టీ.రోడ్ల, బ్లాక్ టాప్ రోడ్లు వేయాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యం అని,పార్టీల కు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,మాజీ అధ్యక్షులు పోచబోయిన జగదీష్ యాదవ్, టంగుటూరి నాగరాజు, యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి,కాలనీవాసులు భాస్కర్ చారి,బాబూరావు,కృష్ణరెడ్డి పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం సాధన కమిటీకి బెస్ట్ ఎన్జీవో ఆఫ్ ది ఇయర్ - 2025 అవార్డు



హైదరాబాద్,మేజర్ న్యూస్: రాష్ట్రంలో అనేక మంది ప్రజలకు అవగాహన సదస్సులు పెట్టి, విద్యార్థి ఉద్యమాలకు సామాజిక ఉద్యమాలకు, విద్యార్థులు అభ్యున్నతి కోసం పాటుపడిన సమాచార హక్కు చట్టం సాధన కమిటీ కి సోషల్ సర్వీస్ విభాగంలో బెస్ట్ ఎన్జీవో ఆఫ్ ది ఇయర్ - 2025 అవార్డ్ వచ్చింది. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ గత కొన్ని నెలలుగా సామాజిక కార్యక్రమాలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తుంది. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సేవలను గుర్తించి స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవో హానర్ సమాచార హక్కు చట్టం సాధన కమిటీ చేసిన సంఘ సేవ, సామాజిక సేవలను గుర్తించిన స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవో హానర్ విశ్లేషించి గౌరవప్రదంగా బెస్ట్ ఎన్జీవో ఆఫ్ ది ఇయర్ - 2025 అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా హైదరాబాదులోనీ సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీలో ఆడిటోరియంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ మరియు సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సభ్యులకు బెస్ట్ ఎన్జీవో ఆఫ్ ది ఇయర్ - 2025 అవార్డు అందించారు. సామాజిక సేవలో ఎప్పుడు ముందుండే చంటి ముదిరాజ్ ప్రతి ఒక్కరికీ మానవ దృక్పథంలో తనవంతు సాకారం చేస్తూనే ఉంటారు. అటు ఆర్టీఐ సంస్థతో విధ్యార్థులకు విద్య పరంగా, ప్రజలకు, మహిళలకు అనేక రంగాల్లో సహాయాలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సేవలను గుర్తించి అవార్డు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.ఆర్గనైజేషన్ మొదలు చేసి ఏడు నెలల్లోనే ఈ అవార్డు పొందడం చాలా సంతోషంగా ఉందని ఇలాంటి అవార్డులు మరెన్నో రావాలని అన్నారు. ఈ అవార్డు పొందడంపట్ల సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సభ్యులు,అభిమానులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల రమేష్, సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపీనాథ్ కట్టెకోల, మేడ్చల్ కన్వీనర్ రామక్రిష్ణ, రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శి రాములు తదితరులు పాల్గొన్నారు.

# యూసుఫ్‌గూడాలో హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో ఘన సాంస్కృతిక మహోత్సవం

**విదేశాల నుండి భక్తుల సమాగమం, సామాజిక సమరసతకు వేదిక**

**కథనం ముఖ్యాంశాలు:**

**వేదిక:** యూసుఫ్‌గూడా కొట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియం

**ఆయోజకులు:** హిందూ సేవా సమితి ఎడ్యుకేషనల్ సొసైటీ

**విశిష్ట అతిథులు:** కేంద్ర మంత్రి, మాజీ ఎమ్మెల్యేలు, శాసనమండలి సభ్యులు

**విశేష కార్యక్రమాలు:** వీణ, భాగవద్గీత పారాయణ, కూచిపూడి నృత్య ప్రదర్శనలు

**విశ్వవ్యాప్త పాల్గొనులు:** అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, ఫిలిప్పీన్స్ నుంచి భక్తుల హాజరు






జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: యూసుఫ్‌గూడా కొట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియంలో హిందూ సేవా సమితి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో విభిన్న ధార్మిక, సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలు అద్భుతంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, ఫిలిప్పీన్స్ లాంటి దేశాల నుంచి భక్తులు, ప్రతినిధులు పాల్గొనడం విశేషం. విదేశాల నుంచి వచ్చిన అతిథుల సమక్షంలో, దుర్గా మైత్రేయి నేతృత్వంలో 100 మంది వీణా కళాకారులతో సంగీత కార్యక్రమం జరిగింది. అలాగే 150 మంది భాగవత్ గీత పారాయణ కార్యక్రమంలో పాల్గొన్నారు, మరో 150 మందితో ప్రత్యేక సంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా 250 మందితో ఘనంగా కూచిపూడి నృత్య ప్రదర్శన కూడా జరగగా, ఇందులో కోకా విజయలక్ష్మి, ఎ. రవి కూచిపూడి, స్నేహా, పావని, కోమల్, శ్రీలక్ష్మి తదితరులు తమ నాట్య ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర కొయిల శాఖ మంత్రి హాజరయ్యారు. అతిథులుగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, మాజీ ఎమ్మెల్యే వేణు గోపాల చారి, మాజీ ఎమ్మెల్సీ నల్లూరి రామచంద్రరావు, భట్టి విజయసారథి, గంగాధర్ శాస్త్రి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమానికి సుబ్రహ్మణ్యం సహకారం అందించారు. ఈ సందర్భంగా హిందూ సేవా సమితి కొత్త కార్యవర్గాన్ని పరిచయం చేశారు. ఇందులో డి.వి. రాధాకృష్ణ అధ్యక్షుడిగా, బి.సి.ఎస్.వి. సుబ్రహ్మణ్యం ఉపాధ్యక్షుడిగా, డి. నిర్మల కార్యదర్శిగా, యు. లక్ష్మణ్ సంయుక్త కార్యదర్శిగా, పి. నాగ శిరోమణి ఖజాంచీగా బాధ్యతలు స్వీకరించారు. ఎం. రవి కిరణ్, టి. రాజ్ కుమార్, కె. ఉమామహేశ్వరి, కె. సుజాత, కె. సుబ్రహ్మణ్యం, హనుమ్ కుమార్ తదితరులు సభ్యులుగా ఉన్నారు. సమితి ప్రతినిధులు మాట్లాడుతూ ఈ కార్యక్రమాల ద్వారా సామాజిక సమరసత, సాంస్కృతిక చైతన్యం పెంపొందించడమే లక్ష్యమని, అన్ని వర్గాలు భాగస్వామ్యంగా పాల్గొని ఈ ఉత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతోందని, విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ కోరారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుస్తకాలు, ప్రింటర్ ను మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై తన చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ బడుల అభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్తుకు సహకరిస్తున్న గణేష్ అసోసియేషన్ సభ్యులను శ్రీశైలం గౌడ్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాపూర్ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శిధిలావస్థలో ఉన్న ఎంఈఓ ఆఫీస్ కోసం మంజూరైన 54 లక్షలతో భవనం పునర్నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నాలుగు గోడల మధ్య ఉన్న విద్యార్థుల ఆలోచనలే రేపటి బంగారు భవిష్యత్తుకు మార్గదర్శకం అవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల కోసం ప్రభుత్వ బడులలో అనేక సౌకర్యాలను సమకూరుస్తుందన్నారు. ప్రభుత్వ బడిలో అడ్మిషన్లు పెరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కూన రాఘవేందర్ గౌడ్, బుచ్చి రెడ్డి, మండల విద్యాధికారి జెమిని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసంత కుమారి, శ్రీహరి, యాదగిరి, శివ, కృష్ణ ప్రసాద్, కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, మాధవరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఒబెన్ ఎలక్ట్రిక్ వినియోగదారుల మద్దతులో నూతన మైలురాయి



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : విద్యుత్ ద్విచక్ర వాహన రంగంలో విశ్వాసార్హ బ్రాండ్‌గా ఎదుగుతున్న ఒబెన్ ఎలక్ట్రిక్, వినియోగదారులకు ఏ వేళైనా అందుబాటులో ఉండే మద్దతు కోసం, నిత్యం పనిచేసే సహాయ ఫోన్‌సేవను ప్రారంభించింది. ఈ సేవతో వినియోగదారులకు నిబద్ధతను మరింత బలపరిచే ప్రయత్నం చేసింది. ప్రతి ప్రదర్శనశాల వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మరమ్మత్తు కేంద్రాలు, వ్యక్తిగత సంబంధాల నిర్వహణ కోసం నియమితులైన మేనేజర్లు, అత్యున్నత ప్రమాణాల ప్రకారం శిక్షణ పొందిన నిపుణులు, మూడు విడతల వీధి సహాయ వ్యవస్థ వంటి సదుపాయాలతో ఒబెన్ వినియోగదారులకు శ్రేష్ఠమైన సేవలను అందిస్తోంది. గత మూడు నెలల్లో వచ్చిన సేవా విజ్ఞాపనల్లో 90 శాతం 72 గంటలలోపే పరిష్కరించడం సంస్థ సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తుంది. తమ విద్యుత్ వాహనాల్లో ఉపయోగించే బ్యాటరీలు, చలన యంత్రాలు, నియంత్రణ పరికరాలు, ద్రవీకరణ పరికరాలు అన్నింటినీ సంస్థ స్వయంగా రూపకల్పన చేసి తయారు చేస్తుంది. దీని వలన నాణ్యతపై పట్టు, లోపాల గుర్తింపు, మరమ్మత్తుల వేగం వంటి అంశాలపై పూర్తి నియంత్రణ ఉంటుంది. బ్యాటరీలకు ఎనిమిదేళ్ళు లేదా ఎనిమిదివేలు కిలోమీటర్ల హామీ, ఇతర ముఖ్య భాగాలకు ఐదేళ్ళు లేదా ఆరువేల కిలోమీటర్ల హామీ ఇచ్చే విధంగా సంస్థ సేవల ప్రమాణా లను నిర్ధారించింది. ఒకొక్క వినియోగదారునికీ ప్రత్యేక వ్యక్తిగత మేనేజర్‌ను నియమించడం ద్వారా కొనుగోలు నుండి మరమ్మత్తుల వరకు నిరంతర సహకారం లభిస్తోంది. శిక్షణ పొందిన నిపుణుల మద్దతుతో కూడిన 'ఒబెన్ సేవా కేంద్రాలు' వినియోగదారులకు విశ్వసనీయ అనుభవాన్ని అందిస్తున్నాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 37 ప్రదర్శనశాలలతో పాటు, ప్రతి ప్రదేశంలో అనుబంధంగా సేవా కేంద్రాలు ఏర్పాటు చేసిన సంస్థ, కొన్నిచోట్ల వాహనాన్ని తీసుకెళ్లి మరల ఇచ్చే సౌకర్యాన్ని కూడా కల్పిస్తోంది. వచ్చే ఆర్థిక సంవత్సరం చివరినాటికి 150కి పైగా ప్రదర్శనశాలలు, 50కి పైగా పట్టణాల్లో సేవా కేంద్రాల ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకుంది. సంస్థ స్థాపకురాలు మరియు అధిపతి మధు మిత అగ్రవాల్ మాట్లాడుతూ "భారతదేశంలో విద్యుత్ వాహనాల వాడకాన్ని ప్రోత్సహించాలంటే, వినియోగదారుల నమ్మకాన్ని గెలుచుకోవాల్సిందే. అందుకు శీఘ్రత, పారదర్శకత, వ్యక్తిగత మద్దతు అవసరం. మా సేవలతో వినియోగదారులకు బంధాన్ని కల్పించేందుకు కృషి చేస్తున్నాం" అని తెలిపారు.

## వాటర్ రిజర్వాయర్ నిర్మాణానికి టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలి : మేకల రాముయాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని మహేంద్ర హిల్స్ లో 5 ఎంఎల్ వాటర్ రిజర్వాయర్ నిర్మాణానికి టెండర్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నేత మేకల రాముయా దవ్ కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన జలమండలి కార్యాలయంలో ప్రాజెక్టు సీజీ ఎం మహేష్ ను కలిసి ఈ సమస్యను వివరిం చారు. అనేక కాలనీలలో నెలకొన్న నీటి సమ స్యల దృష్ట్యా మహేంద్ర హిల్స్ లో చేపట్టబో యే 5 ఎంఎల్ రిజర్వాయర్ పనులకు సంబంధించిన టెండర్ ప్రాసెస్ ను త్వరగా పూర్తి చేయాలని ఆయన కోరారు. తన విన తికి సీజీఎం సానుకూలంగా స్పందించారని మేకల రాముయాదవ్ తెలిపారు.

## గోపాల్ నగర్‌లో.. 'శానిటేషన్ స్పెషల్ డ్రైవ్'



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ ఆదేశాల మేరకు సోమవారం గోపా ల్ నగర్ లో మల్కాజిగిరి సర్కిల్ శానిటైజింగ్ ఇంచార్జ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 'శానిటేషన్ స్పెషల్ డ్రైవ్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఇ మధురిమతో పాటు బీజేపీ సీనియర్ నేత గున్నాల చంద్రశేఖర్ యాదవ్, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు శివ గౌడ్, మల్లారెడ్డి, బండ మహేష్, వెంకటేష్ నేత, శ్రీనివాస్ యాదవ్, నటరాజ్, కాశీనాథ్, లక్ష్మణ్ గౌడ్, కాలనీవాసులు పాల్గొన్నారు

## ప్రీమియా అకాడమీలో కొత్త నాయకత్వానికి పునాది



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను వెలికితీసేందుకు ప్రతిభా ప్రదానం చేసే లక్ష్యంతో ప్రీమియా అకాడమీ 2025%-%26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇన్వెస్టిట్యూర్ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించింది. ఈ సందర్భంగా 30 మందికి పైగా విద్యార్థులు వివిధ నాయకత్వ హోదాలను భుజాన వేసుకున్నారు. వీరిలో స్కూల్ పీపుల్ లీడర్ (ఎస్పిఎల్), అసిస్టెంట్ ఎస్పిఎల్, స్పోర్ట్స్ కెప్టెన్, వైస్ కెప్టెన్, హౌస్ కెప్టెన్లు, మినిస్టర్లు, జూనియర్ ప్రిఫెక్ట్‌లు వంటి బాధ్యతలతో నాయకత్వ హోదాల్లో నియమితులయ్యారు. బ్యాడ్జ్‌లు, సాషెస్‌ల రూపంలో విద్యార్థులకు గుర్తింపును ఇవ్వడం ద్వారా పాఠశాల వారు నిబద్ధతకు గుర్తింపునిచ్చారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన ఐ లవ్ మండేస్ సంస్థ స్థాపకురాలు మాలా మేరీ మార్టినా, కెరీర్ ఎంపికల విషయంలో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం కల్గించడంతోపాటు సంప్రదాయ దారులకు భిన్నంగా అవకాశాలను అన్వేషించే దిశగా స్ఫూర్తిని నూరిపోశారు. ప్రముఖ విద్యావేత్తలు, పాఠశాల వ్యవస్థాపకురాలు మరియు మేనేజింగ్ డైరెక్టర్ సింధూరి రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీమతి తృప్తి రావు, వ్యవస్థాపక బృంద సభ్యుల సమక్షంలో ఈ కార్యక్రమం సజావుగా సాగింది. తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులు బ్యాడ్జ్‌లు, సాషెస్‌లను స్వీకరించడం ఈ వేడుకకు ప్రత్యేకతను తెచ్చింది. ఈ సందర్భంగా సింధూరి రెడ్డి మాట్లాడుతూ, "నాయకత్వం అనేది పదవి కాదని, అది బాధ్యతను ముందుగానే అర్థం చేసుకుని, ఆ దిశగా ఎదగడం అని మా నమ్మకం. విద్యార్థులు తమ లోని సామర్థ్యాలను వెలికితీసుకుని సమాజంలో మార్పును తీసుకొచ్చే నాయకులుగా ఎదగాలి," అని అన్నారు. అదేవిధంగా ప్రిన్సిపాల్ తృప్తి రావు మాట్లాడుతూ, "ఇన్వెస్టిట్యూర్ వేడుక విద్యార్థి జీవితంలో ఒక మైలురాయి. ఇది ఆత్మవిశ్వాసానికి ప్రతీక. నాయకత్వం అంటే అధికారాన్ని కాదు, అది సేవా దృక్పథాన్ని," అని అభిప్రాయపడ్డారు. ప్రజ్ఞ, వినయం, బాధ్యతతో ఎదుగుతున్న ఈ యువతరం%౯ా% పాఠశాల వారసత్వాన్ని కొనసాగించడమే కాకుండా, సమాజంలో మార్పును తీసుకురావడంలో ముందుండే మార్గదర్శకులుగా మారతారని భావిస్తున్నారు.

# విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించి డిజిటల్ క్లాసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గుణాత్మక విద్యను అందించే దిశగా ఉపాధ్యాయులందరూ ప్రత్యేకంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఆదేశించారు. సోమవారం విజయనగర్‌కాలనీలోని ఆసిఫ్‌నగర్-1లోగల ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూప్రభుత్వం విద్యా వ్యవస్తకు ప్రాధాన్యత ఇస్తుందని,పాఠశాలలో నీటి ఇబ్బందులు ఉన్నాయని,ఉపాధ్యాయులు తెలుపగా,సత్వరమే మరమ్మమతు చర్యలు చేపట్టాలని హెచ్.ఎం.డి.ఏ అధికారులకు సమస్యను వివరించా లన్నారు. వాటర్ ట్యాంక్‌ను, మరుగు దోడ్లను ఏప్పటి కప్పుడు శుభ్రం చేయాలని,పదో తరగతి పరీక్షలో 82శాతం ఉత్తీర్ణులవడం ఎంతో అభినందనీయమని, ఈసారికూడ మెరుగ్గైన ఉత్తమ ఫలితాలను సాధి ంచాలన్నారు. పాఠశాల ఆవరణలో ఏన్జీవో ఆధ్వర్యంలో అమన్ వేదిక హోమ్ ద్వారా 60 మందికిపైగా పిల్లలు చదువు తున్నారని పాఠశాల హెచ్.ఎం. ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్‌కు వివరించారు. పాఠశాలకు చెందిన ఓ విద్యార్థి కళ్యాణ్‌రామ్ స్కూల్ గేమ్స్ నేషనల్‌లో 38 కిలోల విభాగంలో స్వర్ణ పతకం సాధించడం,ఖేల్



ఇండియాలోకూడా పాల్గొన్న ఆ బాలుడిని జిల్లా కలెక్టర్ పిలిచి,అభినందించి,క్రీడల్లో మెరుగైన శిక్షణ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ జోన్ డిప్యూటీ ఏడ్యుకేష నల్ ఆఫీసర్ బానోత్ వేంకటేశ్వర్లు, హెచ్.ఎం. షేక్ మహ్మద్ సులేమాన్,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యప్రకాశ్ గజ్జల ఐ.ఎస్. ఎన్ .టి హైదరాబాద్ చాప్టర్ చైర్మన్‌గా ఎన్నిక

### హైదరాబాద్‌ను 4.0 మోడల్ హబ్‌గా అభివృద్ధి చేసే దిశగా ప్రతిజ్ఞ



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఇండియన్ సొసైటీ ఫర్ నాన్-డెస్ట్రక్టివ్ టెస్టింగ్ హైదరా బాద్ చాప్టర్‌కు ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ సూర్యప్రకాశ్ గజ్జల చైర్మన్‌గా ఎన్నికయ్యారు ఎన్ .ఎఫ్.సి క్యాంపస్‌లో జరిగిన కార్యక్ర మంలో డా. కొమల్ కపూర్ నుండి ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా గజ్జల మూడు ప్రధాన వ్యూహాలను ప్రకటించారు ం హైదరాబాద్‌ను ఎన్ .డి.ఈ 4.0 కోసం మోడల్ చాప్టర్‌గా తీర్చిదిద్దడం, ఇండస్ట్రీ-అకాడెమియా అనుసంధానాన్ని బలోపేతం చేయడం, చైతన్యవం తమైన వృత్తిపరమైన కమ్యూనిటీని నిర్మించడమే తన లక్ష్యం అని ఆయన సూచించారు.సూర్యప్రకాశ్ గజ్జల భారతదేశపు మొట్టమొదటి రూఫ్‌టాప్ విండ్మిల్ రూపొందించిన ఆర్కిమెడీస్ గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ. కేంద్ర %మీవీజు% మంత్రిత్వశాఖ నుండి ఆయన నేషనల్ అవార్డు పొందారు.సంస్థ కొత్త కార్యవర్గంలో డా. జి.వి. శివా రావు, డా. కె. శ్రీనివాస్, ఎం.ఎన్.వి. విశ్వనాథ్, రవి, డా. ఎం. ఫణి సూర్య కిరణ్, అతుల్ ఖన్నా తదితరులు కీలక బాధ్యతలు చేపట్టారు.సంస్థ కి దేశవ్యాప్తంగా 5000 మందికిపైగా సభ్యులను కలిగిన నాన్ డెస్ట్రక్టివ్ టెస్టింగ్ నిపుణుల వేదికగా కొనసాగుతోందనీ సూర్య ప్రకాష్ తెలిపారు.

# ఎఫ్.సి.ఐ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్షులుగా ఆది నర్సింహ్మారావు, ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్‌రెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఎఫ్.సి.ఐ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలు కాలనీ కమ్యూనిటీ హాల్‌లో జరిగాయి. ఈ ఎన్నికల్లో ఆది నరసింహారావు ఫ్యానల్ ఘన విజయం సాధించింది. నూతన అధ్యక్షుడుగా ఆది నరసింహారావు, ఉపాధ్యక్షులుగా ఈరటి రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శిగా సలుకూటి చంద్రశేఖర్‌రెడ్డి, ఫైనాన్స్‌సెక్రటరీగా వడ్డేపల్లి సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శులుగా డాక్టర్ వేములపల్లి కృష్ణారావు, పల్లె వాణి, కార్యవర్గ సభ్యులుగా జక్కా అనురాధరెడ్డి, గజ్జల ఝాన్సీలక్ష్మి, కందాల యాదిరెడ్డి, కస్తూరి మురళీకృష్ణ,, మల్లబోయిన మాల్యాద్రి, బత్తార్ రాఘవాచారిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం నూతన అద్యక్షులు ఆది నరసింహారావు మాట్లాడుతూ తమపై నమ్మకంతో తమను గెలిపించిన కాలనీ వాసుల ఆశలను వమ్ముచేయకుండా తామంతా కాలనీ అభివృద్ధి, సంక్షేమం కోసం ముందుకు సాగుతామన్నారు. కాలనీలో ఏర్పడే సమస్యలను ఎప్పటికపుడు అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నిత్యం



కాలనీ వాసులకు అందుబాటులో ఉంటు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. తమ విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఈ సందర్భంగా ఆది నరసింహారావు తెలిపారు.

## చౌదరి బాగ్‌లో ఉచిత టైలరింగ్ కేంద్రం ప్రారంభం

### ప్రారంభించిన కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ భీశ్వ




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రతి మహిళ స్వతహాగా తన కాళ్లపై తాను నిలబడేలా జీవితాన్ని తీర్చిదిద్దుకోవాలని గన్ ఫౌండ్రీ కార్పోరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ భీశ్వ అన్నారు. సోమవారం స్కిల్ ఇండియా డెవలప్మెంట్ , జన శిక్ష శాంతన్ తెలంగాణ లో భాగంగా చౌదరిబాగ్ కమ్యూనిటీ హాల్లో ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని కార్పోరేటర్ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. మూడు నెలల పాటు జరిగే ఈ శిక్షణలో మహిళలు టైలరింగ్ ను పూర్తిగా నేర్చుకోవాలని కోరారు. దీని ద్వారా మహిళల కుటుంబాలకు ఆర్థిక స్వావలంబ కలిగే అవకాశం ఉంటుందని చెప్పారు. మహిళలు ఆర్థికంగా బలపడినప్పుడే సమాజం ప్రగతి పథంలో నడుస్తున్నట్లుగా గుర్తించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీశ్వ ఓం ప్రకాష్, డివిజన్ అధ్యక్షుడు శ్రీకాంత్, విజయ్ సింగ్, శోభ, కావ్య, రేఖ, విమల, మౌనిక, కేశవి, శిరీష, మాల కొండయ్య పిఓ, ట్రైనింగ్ టీచర్ అరుణ , బస్తీవాసులు , మహిళలు పాల్గొన్నారు.

## రోస్టర్ పాయింట్‌లోని లోపాలు వల్ల మాల సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం -మందాల భాస్కర్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఎస్సీ వర్గీకరణలో రోస్టర్ పాయింట్‌లోని లోపాలు వల్ల మాల సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరిగిందని మాల యూత్ ఫెడరేషన్ చైర్మన్ మందాల భాస్కర్ మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణ వల్ల మాలలకు అన్యాయం జరుగుతుందని ఆరోపిస్తూ మాల స్టూడెంట్ జేఏసీ అధ్యక్షులు మాదాసు రాహుల్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మందాల భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణలో మాలలకు 22వ రోస్టర్ పాయింట్ కేటాయించడం వల్ల అన్ని రంగాల్లో మాలలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. షమీమ్ అక్తర్ రిపోర్టు ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో 46 వేల మంది మాదిగ సామాజిక వర్గ ఉద్యోగులు, 36 వేల మంది మాల సామాజిక ఉద్యోగులు ఉన్నారని తెలిపారు. అందులో 15000 మంది ఆంధ్రాకి సంబంధించిన మాల సామాజిక వర్గ ఉద్యోగులు ఉన్నారని అంటే మాదిగల కన్నా తక్కువ ఉద్యోగాలు ఉన్న తక్కువ ఉద్యోగాలు ఉన్న మాలలకు రోస్టర్ పాయింట్లు తీవ్ర అన్యాయాన్ని చేస్తూ 22వ రోస్టర్ పాయింట్ కేటాయించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాబోవు రోజుల్లో జరిగే వివిధ ఉద్యోగ నోటిఫికేషన్‌లలో రోస్టర్ విధానంలో మార్పులు చేయకుంటే మాలలు తీవ్రంగా నష్టపోతారని తక్షణమే తగు మార్పులు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనియెడల రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో మాలలందరూ ఏకమై కాంగ్రెస్ పార్టీని బొందపెట్టడానికి కార్యాచరణ తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓయూ అంసా అధ్యక్షులు నామ సైదులు, కొప్పుల అర్జున్, మద్దెల రాజు, బత్తుల రమేష్, సతీష్, దాసరి రవి, శివ తదితరులు పాల్గొన్నారు.

## బిసి గురుకుల పాఠశాలను సందర్శించిన డా. ఎ.ఎస్ శ్రీనివాస్

### విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నతులుగా ఎదగాలి

### హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ సంయుక్త కార్యదర్శి డా. ఏ.ఎస్. శ్రీనివాస్




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃరంగారెడ్డి జిల్లా మేడిపల్లి మండలంలోని బిసి గురుకుల పాఠశాల, వసతి గృహాన్ని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ సంయుక్త కార్యదర్శి డాక్టర్ ఏ.ఎస్ శ్రీనివాస్ సందర్శించారు. అక్కడ విధ్యార్ధులతో కలియతిరుగుతు విద్యాబోధన, బోజన సదుపాయలు ఎలా ఉన్నాయంటు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రిన్సిపాల్ శంకర్‌బాబును కలిసి విధ్యార్ధులకు సరైన పౌష్టికాహారం అందేవిధంగా చూడాలని, ప్రామాణికమైన విద్యాభ్యాసం కొనసాగేలా చూడాలని కోరారు. తదనంతరం మైనార్టీ గురుకుల పాఠశాలను సందర్శించి అక్కడ విధ్యార్ధులకు అందుతున్న సదుపాయాలను తెలుసుకున్నారు. విధ్యార్ధులతో సరదాగా గడిపి విధ్యార్ధులు గురువులను గౌరవిస్తు ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నతులుగా ఎదగాలని, తద్వారా పాఠశాలకు, విద్య నేర్పిన గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఈ సందర్భంగా డా. ఎ.ఎస్ శ్రీనివాస్ సూచించారు.

# గృహకల్పలో జరుగుతున్న అవకతవకలు, ఇతర సమస్యలపై ఫిర్యాదు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లోని రాజీవ్ గృహకాల్పలో జరుగుతున్న అవకత వకలు అలాగే ఇతర సమస్యలపై మేడ్చల్ ? మల్కాజిగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ కి సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్పలో అనేక అవకతవకలు జరుతున్నట్లు స్థానికంగా వున్న ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. అక్కడ సమస్యలపై పోరాటం చేసే యువత గంజాయికి, మద్యానికి బానిసలుగా మారి సమస్యల పై పోరాటం చేయడం వదిలేశారని అన్నారు. రాజీవ్ గృహకల్ప బ్లాక్ నెంబర్ 31 ప్లాటు నెంబర్ 25 ఖాళీగా వుందని, అలాగే దాదాపు 50 ప్లాట్లు ఎవ్వరి కేటాయించలేదని తెలిపారు. వాటిని కొంత మంది కబ్జాదారులు కబ్జా చేశారని తెలిపారు. అటి ప్లాట్లను పరిశీలించి



కబ్జాదారుల నుండి ఖాళీ చేయించి పేద ప్రజలకు కేటాయించాలని లేనిపక్షంలో సీపీఐ పార్టీగా పేద ప్రజలకు పంచుతామని హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆశీ. యాదయ్య, బి.కుమారు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో పలు అభివృద్ధి పనులను

# పరిశీలించిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి




హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):జంక్షన్ అభివృద్ధి యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. సోమవారం ఆమె శేరిలింగంపల్లి జోన్ లోని పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు.జక్షన్ అభివృద్ధిలో 11 ఆస్తులు కోల్పోతున్న వారితో మాట్లాడి సాయత్రం వరకు నివేదిక ఇవ్వాలని జోనల్ కమీషనర్ ను మేయర్ ఆదేశించారు. అవసరమైతే స్టాండింగ్ కమిటీలో చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా బ్రహ్మ శంకర్ నగర్ లో ఓపెన్ జిమ్, మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను పరిశీలించి నిర్దేశించిన కాలవ్యవధిలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జోనల్ కమీషనర్ ను కోరారు.మూడు అంగన్వాడీ కేంద్రాలను పరిశించించి పిల్లలకు అందిస్తున్న పోషకాహారం వివరాలను తెలుసుకొని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. మరో అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయాలని బస్తీ వాసులు మేయర్ ను కోరగా తగు చర్యలు తీసుకోవాలి జోనల్ కమీషనర్ ను ఆదేశించారు. యూసఫ్ గూడ ట్రాన్స్ఫర్ స్టేషన్ ను పరిశీలించి స్వచ్ఛ ఆటో డ్రైవర్ లతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దానితో పాటు కేటాయించిన ఇంటింటి చెత్త సేకరణ చేయని వారి స్థానంలో ఇంకొక నిరుద్యోగ యువతకు అలాట్ చేస్తామన్నారు. ట్రాన్స్ఫర్ స్టేషన్ కెపాసిటీ పెంచాలని, స్వచ్ఛ ఆటో డ్రైవర్ లు కోరగా కెపాసిటీ పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్, ఏ సి శానిటేషన్ రాంకీ యాజమాన్యాన్ని ఆదేశించారు.ఈ సందర్భంగా మేయర్ రహమత్ నగర్, బ్రహ్మ శంకర్ నగర్, యూసఫ్ గూడ ప్రదేశాలలో పర్యటించి పలు పనులను పరిశీలించారు. కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి.జోనల్ కమీషనర్ హేమంత్ సహదేవ్ రావు,సి ఈ సహదేవ్ రత్నాకర్, ఏ సి శానిటేషన్ రఘు ప్రసాద్, ప్రాజెక్టు ఈ ఈ నూన్య నాసిక్, టౌన్ ప్లానింగ్ అధికారులు తులసి రామ్, శ్యామ్,డిప్యూటీ కమీషనర్ జాకీయ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

# నవభారత్ కాలనీ కాకతీయ హిల్స్ రోడ్ తక్షణమే తెరవాలి

## బీజేపీ నేత రవికుమార్ యాదవ్ హెచ్చరిక



మాదాపూర్ మేజర్ న్యూస్ : మాదాపూర్ డివిజన్ పరిధిలోని నవభారత్ నగర్ కాలనీ కాకతీయ హిల్స్ రోడ్‌ను తక్షణమే తెరవాలని, లేకపోతే బీజేపీ ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపడుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి రవికుమార్ యాదవ్ హెచ్చరించారు. గత 30-40 ఏళ్లుగా ప్రజలు సాధారణ రాకపోకల కోసం ఉపయోగిస్తున్న ఈ రోడ్డును కొందరు ప్రైవేట్ వ్యక్తులు తమ స్వంత ఆస్థిగా పేర్కొంటూ మూసివేయడంపై కాలనీ వాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన రవికుమార్ యాదవ్, కాలనీ ప్రజలు, స్థానిక నాయకులతో కలిసి పర్యటించి, సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోడ్డును గతంలో ప్రజలు, నాయకులు, నేతలు అందరూ యథేచ్ఛగా ఉపయోగించేవారు. ఇప్పుడు ఆకస్మికంగా దానిని ప్రైవేట్ అని ప్రకటించి ఇరువైపులా మూసివే యడమేం న్యాయమో" అని ప్రశ్నించారు. గతంలో ఇదే రోడ్డుమార్గం ద్వారా పాదయాత్ర కూడా చేసినట్లు గుర్తుచేశారు .ప్రత్యామ్నాయ మార్గం చూపిస్తామని చెప్పినప్పటికీ ఇప్పటికీ ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం బాధాకరమన్నారు. "పది రోజుల్లోగా రహదారి తెరవకపోతే ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి గారితో కలిసి పెద్ద ఎత్తున ధర్నా చేస్తాం" అని హెచ్చరించారు. జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి రాధాకృష్ణ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీశైలం కురుమ, సీనియర్ నాయకులు మహేందర్ యాదవ్, విజయ్ రెడ్డి, సుమన్ నాయక్, సత్యనారాయణ, లక్ష్మణ్, వినోద్, గణేష్ రెడ్డి, శ్రీనివాస్, సతీష్, సాయి తదితరులు పాల్గొన్నారు.కాలనీ వాసులు బీజేపీ నాయకుల సహకారంపై హర్షాతిరేకాలు వ్యక్తం చేసి ధన్యవాదాలు తెలిపారు.

# ట్రాఫిక్ రద్దీని తగ్గించేలా రోడ్డు నిర్మాణ పనులకు చర్యలు



కొంపల్లి మేజర్ న్యూస్ : నాలానిర్మాణం పనులతో పాటు నూతన అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులకు చర్యలు చేపట్టి ట్రాఫిక్ రద్దీని తగ్గించాలని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సోమవారం 131 కుత్బుల్లాపూర్ డివిజన్ రామిరెడ్డి నగర్, పాపయ్య యాదవ్ నగర్ లలో వివిధ విభాగాల అధికారులతో పర్యటించారు. ఈ సందర్భంగా సుచిత్ర, అల్వాల్, బ్యాంక్ కాలనీ వంటి ప్రాంత వాసులు త్వరగా వారి గమ్యస్థానాలను చేరేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న ఐడిపిఎల్ నుంచి రామ్ రెడ్డి నగర్, పాపయ్య యాదవ్ నగర్ ల మీదుగా ఉన్న రోడ్డుపై ఉదయం, సాయంత్రం వేళల్లో అధిక సంఖ్యలో వాహనాలు తిరగడం వల్ల తీవ్ర రద్దీగా మారుతుందన్నారు. పోటీ పరీక్షల సమయాల్లో అయితే ఇది మరింత రద్దీగా మారుతుందని తద్వారా పిల్లలు, కాలనీలలోని వయోవృద్ధులు ఆ రోడ్డులో నడవలేక తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యను తగ్గించేందుకు ఐడిపిఎల్ నుంచి దిల్ కుష్ నగర్ వరకు అప్రోచ్ రోడ్డు నిర్మాణము చేపట్టాలని స్థానికులు ఎమ్మెల్యేని కోరారు. అదేవిధంగా పాపయ్య యాదవ్ నగర్, రాంరెడ్డి నగర్ లలో నెలకొని ఉన్న కల్వర్టు నిర్మాణ పనులు, బ్రిడ్జి నిర్మాణం, విస్తరణ, 100 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు, మసీదు నుండి భూగర్భ డ్రైనేజీ పనులను చేపట్టడం వంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ఐడిపిఎల్ నుంచి దిల్ కుష్ నగర్ వరకు అప్రోచ్ రోడ్డు నిర్మాణంతోపాటు, నాలా బ్రిడ్జి పనులను, రామిరెడ్డి నగర్ లో నూతన కల్వర్టు నిర్మాణము, భూగర్భ డ్రైనేజీ పనులను, ప్రధాన రహదారిని 100 ఫీట్లకు విస్తరించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గతంలో 2020వ సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వము గెజిట్ ద్వారా దిల్ కుష్ నగర్ నుంచి పాపయ్య యాదవ్ నగర్ వరకు చేపట్టడం జరిగిందని, తద్వారా ట్రాఫిక్ రద్దీని తగ్గించామన్నారు. ఈ ఐడిపిఎల్ మెయిన్ రోడ్డు నుంచి రామ్ రెడ్డి నగర్, పాపయ్య యాదవ నగర్ లకు అప్రోచ్ రోడ్డు నిర్మాణం చేపడితే ట్రాఫిక్ సమస్యను మరింత పరిష్కరించవచ్చని అన్నారు. అనంతరం స్థానిక హనుమాన్ దేవాలయం నందు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఈ పాపమ్మ, ఏఈ అనురాగ్, మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, నాయకులు సురేందర్ రెడ్డి, బొంబాయి శ్రీను, నార్లగంటి బాలయ్య, నార్లకంటి రమేష్, రమణారెడ్డి, రామిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు యాదవ రెడ్డి, ఉపాధ్యక్షులు హీరాలాల్ భాటి, పాపిరెడ్డి, కోశాధికారి చంద్రశేఖర్ రెడ్డి, సుభాష్ గౌడ్, రవీందర్ రెడ్డి, జయేంద్ర గౌడ్, సత్యనారాయణ, పాపయ్య యాదవ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు భవ్ నారాయణ, సాయి బాబు, నరసింహ రెడ్డి, పీసీ రావు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ తెలంగాణ నూతన రాష్ట్ర అధ్యక్షునిగా రామ్ చందర్ రావు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన బీజేపీ అధ్యక్షులుగా శాసన మండలి మాజీ సభ్యులు రామచంద్ర రావును బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్ మర్యాపూర్వకంగా సోమవారం రోజున తార్నాకలోని వారి నివాసంలో శాలువీఆతో సత్కరించి భారతీయ జనతా పార్టీని రాష్ట్రంలో అధికార దిశలో పయనింపచేసి ముందుండాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ నియోజకవర్గ బీజేపీ నాయకులు, నాగేశ్వర్ రెడ్డి, హరి, నేతి సత్యనారాయణ, ఉపేందర్, దత్తు, శశి, శివాజీ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ హయాంలో వైభవంగా అమ్మవారి కల్యాణం

### -మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



అమీర్ పేట,మేజర్ న్యూస్: తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడిన తరువాత మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వ హయాంలో బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవాలను వైభవంగా నిర్వహించామని మాజీ మంత్రి,సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.వివిధ శాఖల అధికారులతో కలిసి ఎల్లమ్మ దేవస్థానం పరిసరాల్లో సోమవారం పర్యటించారు. ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో అమ్మవారి కళ్యాణం ఆలయం లోపల నిర్వహించే వారన్నారు.చాలా మంది భక్తులకు కల్యాణం చూసే అవకాశం ఉండేది కాదని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆలయం బయట భారీ షెడ్డును నిర్మించి భక్తులు అందరూ వీక్షించే విధంగా షెడ్డు క్రింద కళ్యాణం నిర్వహిస్తూ వస్తున్నట్లు తెలిపారు.అమ్మవారి కళ్యాణానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు దాతలు అల్పాహారం, భోజనం అందిస్తున్నారని వారికి అభినందనలు తెలిపారు. గత సంవత్సరం కల్యాణంలో ఏర్పడిన ఆటంకాలు,ఇబ్బందులు ఈ సంవత్సరం లేకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.ఆలయం వద్దకు రాలేకపోయిన భక్తులు అమ్మవారి కళ్యాణాన్ని వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా వీక్షించే విధంగా ప్రత్యక్ష ప్రసారం జరిగేలా ఏర్పాట్లు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. బుధవారం నిర్వహించే రథోత్సవం కూడా ప్రశాంతంగా ఘనంగా జరిగేలా చూడాలన్నారు.ఎలాంటి ఆంక్షలు విధించవద్దని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి,ఆలయ చైర్మన్ సాయిబాబా గౌడ్, ఈఓ మహేందర్ గౌడ్,అన్నపూర్ణ, సూపరింటెండెంట్ హైమావతి,సనత్ నగర్, అమీర్ పేట డివిజన్ల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొలన్ బాల్ రెడ్డి,హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్,ప్రవీణ్ రెడ్డి, నామన సంతోష్ కుమార్, కరుణాకర్ రెడ్డి, సురేష్ గౌడ్,కూతురు నర్సింహ,రాజేష్, బల రాం,శేఖర్,గోపిలాల్ చౌహాన్,భూపాల్ రెడ్డి,ఆకుల రాజు తదితరులు ఉన్నారు.

సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,

సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు

ఆసక్తిగల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# ఆకెరాకు రూ.125 కోట్ల పెట్టుబడి ల్యాబ్ వజ్రాల రంగంలో వేగవంతమైన విస్తరణ



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : వజ్రాల రంగంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలుకుతున్న ఆకెరా సంస్థ కొత్త మైలురాయిని చేరుకుంది. ల్యాబ్‌లో తయారయ్యే వజ్రాలతో అలంకరణ బంగారు ఆభరణాలలో ప్రాధాన్యత సంపాదిం చుకుం టున్న ఆకెరా సంస్థకు తాజాగా రూ.125 కోట్ల పెట్టుబడి లభించింది. పీక్ ఎక్స్ వి పార్ట్నర్స్ నేతృత్వంలో ఈ పెట్టుబడి సమ కూరగా, ఫైర్‌సైడ్ వెంచర్స్, స్వారో క్యాపిటల్, ప్రత్యా వెంచర్స్, ఆల్టీరియా క్యాపిటల్ సంస్థలు తిరిగి పెట్టుబడి పెట్టాయి. ఆకెరా తన రిటైల్ విస్తరణకు, నూతన నమూనాలు ప్రవేశపెట్టేందుకు, ఉత్పత్తుల నాణ్యత పెంపు కోసం ఈ పెట్టుబడిని వినియోగించనుంది. బెంగళూరు, ఢిల్లీ ఎన్‌సిఆర్, హైదరాబాద్‌లలో ఇప్పటికే 13 స్వంత దుకాణాలు ఏర్పాటు చేసి, వినియోగదారుల నుండి విశేష స్పందన పొందిన ఆకెరా సంస్థ, ఇప్పుడు ఇతర నగరాలవైపు విస్తరించనుంది "ల్యాబ్ వజ్రాల విభాగంలో ఆకెరా స్పష్టమైన నాయకత్వాన్ని చూపుతోంది. వినూత్న ఆలోచనలతో ముందుకు సాగుతున్న లీసా, కుమార్‌లకు మేము భవిష్యత్తులో పూర్తి మద్దతు ఇస్తాం," అని పీక్ ఎక్స్ వి పార్ట్నర్స్ ప్రిన్సిపల్ అభిషేక్ మోహన్ తెలిపారు. ఆకెరా వ్యవస్థాపకురాలు, సీఈఓ లీసా ముఖేద్కర్ మాట్లాడుతూ, "ప్రతిష్టాత్మకమైన వజ్రాలు, క్లాసిక్ డిజైన్లతో ఆకెరా భారత మహిళలకు నిజమైన విలువను అందిస్తోంది. దాదాపు 1000 కోట్ల టర్నోవర్ లక్ష్యంగా మా ప్రయాణం కొనసాగుతుంది" అని పేర్కొన్నారు. కో ఫౌండర్ కుమార్ సౌరభ్ మాట్లాడుతూ, "మేము మార్కెట్‌ను ఎదురిస్తూ నూతన దిశలో దూసుకెళ్తున్నాం. ఈ పెట్టుబడి మా ధైర్యాన్ని మరింత పెంచింది. నిలకడగా, భవిష్యత్తు దృష్టితో మేము బ్రాండ్‌ను నిర్మించుకుంటాం" అని అన్నారు. ఫైర్‌సైడ్ వెంచర్స్ వ్యవస్థాపకుడు కన్వల్జిత్ సింగ్ అన్నారు, "ఆకెరా సంస్థ కేవలం ల్యాబ్ వజ్రాల బ్రాండ్ మాత్రమే కాదు, ఇది భవిష్యత్తు ఆభరణాల విభాగానికి మార్గదర్శకంగా మారుతుంది" అని చెప్పారు. ఐ జి ఐ ధృవీకరణ పొందిన వజ్రాలు, ఆధునిక-సాంప్రదాయ మేళవింపు డిజైన్లు, సామాజిక బాధ్యత కలిగిన "షేర్ ది స్పార్కిల్" కార్యక్రమంతో ఆకెరా వినియోగదారుల గుండెల్లో స్థానం సంపాదిస్తోంది. ప్రతి అమ్మిన ఆభరణంపై ఒక బాలిక విద్యకు తోడ్పాటునివ్వడం ద్వారా ఆకెరా సంస్థ **సామాజిక బాధ్యతను పంచుకుంటోంది. సంస్థ విశేషాలు:** 2023లో బెంగళూరులో స్థాపితమైన ఆకెరా, వ్యవస్థాపకులు లీసా ముఖేద్కర్, కుమార్ సౌరభ్ నేతృత్వంలో, మార్కెటింగ్, రిటైల్, వజ్రాల రంగాల్లో 50 ఏళ్ల అనుభవంతో స్థాపించబడింది. బెంగళూరు, హైదరాబాద్, ఢిల్లీ, నోయిడా, గురుగ్రామ్‌లలో దుకాణాలతో ఆకెరా వేగంగా విస్తరిస్తోంది. తన ప్రత్యేక "సిగ్నేచర్ కట్" డిజైన్లతో, పర్సనలైజ్డ్ సేవలతో ఆకెరా సంస్థ భారత ఆభరణాల రంగాన్ని కొత్త దిశగా తీసుకెళ్తోంది.

# రగ్బీ ప్రీమియర్ లీగ్‌లో హైదరాబాద్ హీరోస్‌కు తృతీయ స్థానం

## జావేద్ హుస్సేన్‌కు ఇండియన్ ప్లేయర్ ఆఫ్ ది సీజన్ అవార్డు

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: జీఎంఆర్ రగ్బీ ప్రీమియర్ లీగ్ (ఆర్పీఎల్) తొలి సీజన్‌లో మాన్యుయెల్ మోరెనో నాయకత్వంలోని హైదరాబాద్ హీరోస్ మూడో స్థానాన్ని కైవసం చేసుకుంది. బెంగళూరు బ్రేవ్‌హార్ట్స్‌తో జరిగిన వర్గీకరణ పోరులో 17%-%12 తేడాతో గెలిచింది. ఈ మ్యాచ్‌లో ఫేవరెట్‌గా బరిలో నిలిచిన హీరోస్ జట్టు అందుకు తగ్గట్టుగా ఆడింది. గాయాల కారణంగా జావేద్ హుస్సేన్, టెరియో తమాని, లౌతారో బజన్ వెలెజ్ వంటి కీలక ఆటగాళ్ల సేవలు లేకుండానే ఈ పోరులో స్థిరంగా ఆడి బ్రేవ్‌హార్ట్స్‌ను ఓడించింది. కెప్టెన్ మోరెనో, జోజి నసోవా, కెవిన్ వెకేశా, భూపిందర్ సింగ్ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.'ఇది నిజంగా అద్భుతమైన సీజన్. హైదరాబాద్ హీరోస్‌కు ప్రాతినిధ్యం వహించడం, నా జట్టుతో కలిసి ఆడటం చాలా ఆనందంగా ఉంది.మేం సీజన్ అంతా అద్భుతంగా ఆడినప్పటికీ, కోరుకున్న ఫలితం రాలేదు. కానీ, మైదానంలో వంద శాతం కృషి చేసిన క్రీడాకారులకు నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను.




వచ్చే సీజన్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. హైదరాబాద్ హీరోస్ మరింత బలంగా తిరిగి వస్తుందని హైదరాబాద్ హీరోస్ కెప్టెన్ మాన్యుయెల్ మోరెనో పేర్కొన్నాడు. జావేద్ హుస్సేన్‌కు ఇండియన్ ప్లేయర్ ఆఫ్ ది సీజన్ అవార్డు: టోర్నమెంట్‌లో అత్యుత్తమ భారతీయ ఆటగాడిగా నిలిచిన జావేద్ హుస్సేన్ హైదరాబాద్ హీరోస్ విజయానికి కీలకమయ్యాడు. "ఈ లీగ్‌లో భాగమయ్యే అవకాశం లభించినందుకు, నేను ఇంతకాలం కష్టపడినదంతా చూపించే అవకాశం లభించినందుకు చాలా కృతజ్ఞుడను. నా సామర్థ్యాలపై నమ్మకం ఉంచిన నా కోచ్‌కి, నా సహచరులకు ధన్యవాదాలు, ఇది నా ప్రదర్శనకు చాలా సహాయపడింది. ఈ సీజన్ నుంచి మేం చాలా నేర్చుకున్నాం.వచ్చే సీజన్ కోసం ఉత్సాహంగా ఉన్నాం" అని జావేద్ హుస్సేన్ అన్నాడు.ఈ లీగ్‌లో అన్ని ఇతర జట్లను కనీసం ఒక్కసారైనా ఓడించిన ఏకైక జట్టుగా హైదరాబాద్ హీరోస్ నిలిచింది. హీరోస్ ఈ సీజన్‌లో అత్యధిక ట్రైలు (50), అత్యధిక కన్వర్షన్లు (32), అత్యధిక టాకిల్స్ (207), అత్యధిక పాయింట్లు (314), అత్యధిక అసిస్ట్‌లు (37) సాధించి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. వ్యక్తిగత ప్రదర్శనలలో టెరియో తమాని (అత్యధిక కన్వర్షన్లు - 18), మాక్స్ రోడిక్ (అత్యధిక టాకిల్స్ - 31), మాన్యుయెల్ మోరెనో (30 టాకిల్స్) రాణించారు.

# డాక్టర్ డి శైలజకు వైద్యరత్న అవార్డు ప్రదానం



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : మానవాళి మనుగడకు వైద్యుల సేవలు మరువ లేనివని తెలంగాణ రాష్ట్ర శాసలమండలి డిప్యూటీ చైర్మన్ ఎమ్మెల్సీ, మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండ ప్రకాష్ అన్నారు. భారతరత్న డాక్టర్ బి సి రాయ్ జయంతిని పురస్కరించుకొని జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో సోమవారం బంజారాహిల్స్ లోని మినిస్టర్స్ క్వార్టర్లో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. భగవంతుడి తో సమానమైనది వైద్య వృత్తి అని పేద రోగులకు వైద్యులు మానవతా దృక్పథంతో నిస్వార్ధంగా సేవలు అందించాలని పిలుపునిచ్చారు. భారతరత్న బీసీ రాయ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని గ్రామీణ నిరుపేద ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ ఒక సందేశం పంపుతూ.. ఎందరో జీవితాలను కాపాడుతూ మరెందరో కొత్త జీవితాలను ఇస్తున్న వైద్యుల సేవలు అభినందనీయమని తెలిపారు. ప్రముఖ న్యాయవాది మరియు టిసిసి సెక్రెటరీ జనరల్ టి ఎ మురళీమోహన్ మాట్లాడుతూ.. పగలు రాత్రి తేడా లేకుండా అవిశ్రాంతంగా పనిచేస్తూ సొంత అవసరాలను సైతం త్యాగం చేసి ఎందరో జీవితాలను కాపాడుతున్న వైద్యుల సేవలు మరువ లేనివని అన్నారు.ఈ సందర్భంగా గత 25 సంవత్సరాలుగా నిర్విరామంగా వైద్యం ఆరోగ్య రంగంలో సేవలందిస్తూ హిమాయత్ సాగర్ రాజేంద్రనగర్ లోని రాష్ట్ర ప్రభుత్వ ఇంజనీరింగ్ పరిశోధన లేబరేటరీ లో ఉన్న ఆసుపత్రిలో సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ డి శైలజ కు ఈ ఏడాది వైద్యరత్న అవార్డు 20 25 ను శాలువా, జ్ఞాపిక, పూలమాల ప్రశంసా పత్రంతో ముఖ్య అతిథి డాక్టర్ బండ ప్రకాష్ అవార్డును ప్రధానం చేసి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ రంగస్వామి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కంటెస్టెడ్ ఎంపీ పుస్తే శ్రీకాంత్, పవన్ రెడ్డి, జి. మంజుల సంస్థ కోఆర్డినేటర్ జీ.వేణుగోపాల్ ముదిరాజ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# రక్తదాన శిబిరం ఏర్పాటు






హయత్ నగర్, మేజర్ న్యూస్ః మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ హిల్స్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో భీమ ఫౌండేషన్%-% తెలంగాణ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశరు. కార్యక్రమానికి బీఆర్ ఎస్ డివిజన్ మాజీ అధ్యక్షుడు పోచబోయిన జగదీశ్ యాదవ్, జక్కిడి రఘువీర్‌రెడ్డి హాజరై రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన భీమా ఫౌండేషన్ వారిని, కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ రక్తదానం చేసిన దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ హిల్స్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, డివిజన్ నాయకులు, యువత, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పప్పేట్ షో..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణా ప్రభుత్వం మరియు భారతీయ లోక్ కళా మండల్, ఉదయపూర్, రాజస్థాన్ సంయుక్తంగా, రాజ బహుదూర్ వేంకటరామారెడ్డి మహిళా కళాశాల సహకారంతో డా. లాయక్ హుస్సేన్ గారు రచించి దర్శకత్వం వహించిన ' రామాయాణం' ఇతి: హాసాన్ని పప్పేట్ షో ద్వారా కాలేజీ ఆడిటోరియం నందు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ సెక్రెటరీ, ప్రొ. సుదర్శన్ రెడ్డి గారు, ప్రిన్సిపాల్ ప్రొ. జే. అచ్యుత దేవి హాజరైయ్యారు. ఈ కార్యక్రమం పర్యవేక్షణను కాలేజీ సంస్కృతిక కమిటీ శ్రీమతి బాల ప్రవళ్ళిక, తెలుగు అధ్యాపకురాలు మరియు డి. హరిత, అధ్యాపకురాలు కావించారు. డా. మామిడి హరికృష్ణ, సంచాలకులు, తెలంగాణా భాషా %డ% సాంస్కృతిక శాఖ, తెలంగాణా ప్రభుత్వం వారి సహాయ సహకారాలతో కార్య క్రమం విజయవంతం అయ్యింది.

## జలమండలి ఉద్యోగి కొలుకులపల్లి యాదగిరికి ఘనంగా వీడ్కోలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నారాయణగూడ జలమండలి ఉద్యోగి కొలుకులపల్లి యాదగిరి పదవీ విరమణ మహోత్సవం జలమండలిలో సహచర ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ వీడ్కోలు సభలో తోటి ఉద్యోగులు ఆయనను ఘనంగా సత్కరించి సేవలను గుర్తు చేసుకున్నారు. గత 27 ఏళ్లుగా నారాయణగూడ జలమండలి లో వర్క్ ఇన్స్పెక్టర్ గా సేవలందిస్తూ తోటి ఉద్యోగులతో సఖ్యతగా ఉండేవారని గుర్తు చేసుకున్నారు. తన 39 ఏళ్ల సర్వీసులో వృత్తి పట్ల తాను చూపిన అంకితభావం తోటి ఉద్యోగులకు ఆదర్శమని వారు కొనియాడారు. ఉద్యోగ విరమణ ప్రతి ఒక్కరికి తప్పదని అన్నారు. సర్వీసులో ఉండగా చేసిన సేవ మాత్రమే సహచర ఉద్యోగులలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు.

## కాలనీల్లో మంచినీరు, డ్రైనేజీ సమస్యలపై అధికారులు అప్రమత్తం కావాలి : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్, హెచ్ఏఎల్ కాలనీ, ఇతర బస్తీల్లో వర్షాకాలంలో తలెత్తే డ్రైనేజీ సమస్యలపై జలమండలి అధికారులు వెంటనే స్పందించాలని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రత్యేక సమీక్ష సమావేశంలో వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ కృష్ణ, డీజీఎం నరేందర్ రెడ్డి, మేనేజర్లు అభిషేక్ రెడ్డి, సందీప్ రెడ్డి తదితరులతో కలిసి స్థానిక పరిస్థితులపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... "కాలనీల్లో పొంగుతున్న డ్రైనేజీలు, మంచినీటి నిల్వలపై శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలి. అన్ని కాలనీల్లో పర్యటించి సమస్యలను గుర్తించాలి" అని తెలిపారు. పలువురు స్థానిక నాయకులు, కాలనీల ప్రతినిధులు డ్రైనేజీ సమస్యలపై వినతిపత్రాలు అందించగా, వాటిపై స్పందించిన జిఎం కృష్ణ గారు త్వరలోనే విస్తృత పర్యటన నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ అధ్యక్షుడు కొండల్ రెడ్డి, వార్డు మెంబర్ రాంబాబు, హెచ్ఏఎల్ కాలనీ ప్రెసిడెంట్ పరశు రామ్, లింగారెడ్డి, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, కుమార్, శంకర్, సిద్దయ్య, ప్రవీణ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత యాదవ మహాసభ, గ్రేటర్ హైదరాబాద్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా జి. త్రీణయ్ యాదవ్

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: అఖిల భారత యాదవ మహాసభ, గ్రేటర్ హైదరాబాద్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గా జి. త్రీణయ్ యాదవ్ నియమితులయ్యారు. అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం అనంతరం యువజన విభాగం గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శిగా గాంధీభవన్, నాంపల్లికి చెందిన జి. త్రీణయ్ యాదవ్ ని రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీంద్రనాథ్ యాదవ్ ఆదేశాల మేరకు నియమిస్తూ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్ సమక్షంలో నియామక పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు గొర్ల యశ్వంత్ రాజ్ యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ యువజన విభాగం అధ్యక్షులు ఎం.విజయ్ యాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులతో పాటు జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్ తో పాటు రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీందర్ యాదవ్, రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు గొర్ల యశ్వంత్ యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ యువజన అధ్యక్షులు ఎం విజయ్ యాదవ్, నితిన్ యాదవ్, తన్మయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




## డా.ఇయస్ సూర్యనారాయణకు 'అపూర్వ' గౌరవం!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : లయన్స్ క్లబ్ ఆఫ్ అపూర్వ నూతన అధ్యక్షునిగా ఏకగ్రీవంగా లయన్ డా.ఇయస్ సూర్యనారాయణ ఎన్నికయ్యారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అపూర్వ డిస్ట్రిక్ట్ 320ఏ,రీజియన్ 7,జోన్2,లయన్ స్టిక్ ఇయర్2025-2026 నూతన అ ,ధ్య క్ష్ ుని గా సమాజసేవకురాలు,కళాకారుడు లయన్ డా.ఇ.యస్.సూర్యనారాయణను లయన్స్ క్లబ్ ఆఫ్ అపూర్వ అధ్యక్ష ఎన్నికల్లో లయన్ టి.నైనాదేవి యంజేయ్ ,రిటైర్డ్ జాయింట్ కలెక్టర్, అపూర్వ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ , లయన్ వై. సుధాకర్‌రావు, క్లబ్ సభ్యుల సమక్షంలో నిర్వహించిన ఎన్నికల్లో క్లబ్ నూతన అధ్యక్షునిగా లయన్ డా.ఇయస్ సూర్యనారాయణను ,కార్యదర్శిగా డా.యల్ .మహేష్‌ను ,ట్రెజరర్‌గా టి.నైనాదేవి యంజేఎఫ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈమేరకు డా.ఇయస్ సూర్యనారాయణ బాగ్‌లింగంపల్లి ఎస్వీకేలో విలేకరుల సమావేశంలో తెలిపారు.జూలై 6న లయన్స్‌భవన్ సికింద్రాబాద్‌లో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం ఉంటుందని సూర్యనారాయణతెలిపారు.

## బాలల నృత్యం సమ్మోహనం..



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : శ్రీఆకాంక్ష చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శృంగేరి శంకమఠంలో బాలల నృత్యకార్యక్రమం జరిగింది.ముఖ్యఅతిథిగా పాలకుర్తి మధుసూదన్‌రావు(దూరదర్శన్ పూర్వసంచాలకులు)హాజరై బాలలను అభినందించారు.విశఖా ప్రకాశ్ నృత్యగురువు శిష్యులు-లితిక,వేదశ్రీ, శ్రీహిత, కార్తీక,భావజ్ఞ,హరిత,గీతిక నృత్యాలన్నిప్రదర్శించారు.ట్రస్టు వ్యవస్థాపకులు పాలపర్తి సంధ్యారాణి, రఘుశ్రీ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ అపూర్వ నూతన అధ్యక్షుడిగా డాక్టర్ ఇఎస్ సత్యనారాయణ

**హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :**

లయన్స్ క్లబ్ సభ్యుల సమక్షంలో జరిగిన ఎన్నికల్లో నూతన అధ్యక్షుడిగా సమాజ సేవకులు , కళా పోషకులు లయన్ డాక్టర్ ఈ.ఎస్ సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈయన 2025 - 2026 ఆర్థిక సంవత్సరానికి గాను అధ్యక్షుడిగా సేవలు అందించనున్నారు. కార్యదర్శిగా లయన్ డాక్టర్ ఎల్ మహేష్ ట్రెజరర్ గా లయన్ టి నైనా దేవి, ఎం జె ఎఫ్ లను సైతం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరి ప్రమాణ స్వీకార మహోత్సవం ఈనెల 6న లయన్స్ భవన్ సికింద్రాబాద్లో అత్యంత ఘనంగా నిర్వహించనున్నారు. వీరు లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అపూర్వ డిస్టిక్ 320 ఏ, రీజియన్ 7, జోన్ 2 నకు సేవలందించనున్నారు.

# విజయవంతంగా ముగిసిన క్రీడా పోటీలు

### జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ మీట్‌లో మీడియా, కార్పొరేటర్లు, ఉద్యోగుల ఉత్సాహభరితమైన భాగస్వామ్యం



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక స్పోర్ట్స్ మీట్ విక్టోరియా ప్లే గ్రౌండ్ లో సోమవారం సాయంత్రం ఘనంగా ముగిసింది. ఈ క్రీడా పోటీలలో మీడియా ప్రతినిధులు, కార్పొరేటర్లు, జీహెచ్ఎంసీ ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను ప్రోత్సహించడంతో పాటు వివిధ వర్గాల మధ్య సత్సంబంధాలను పెంపొందించే లక్ష్యంతో ఈ క్రీడా సంబరాలు నిర్వహించారు.ఈ పోటీల్లో క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, చెస్, షటిల్ బ్యాడ్మింటన్, మ్యూజికల్ చైర్, టెన్నీ కాయిట్, క్యారమ్స్, లెమన్ అండ్ స్పూన్ రేస్, అథ్లెటిక్స్ వంటి పలు రకాల క్రీడాంశాలు ఏర్పాటు చేశారు. పురుషులు, మహిళల విభాగంలో పోటీలు జరిగాయి. పోటీలలో పాల్గొన్న వారందరూ క్రీడాస్ఫూర్తిని ప్రదర్శిస్తూ, ఒకరికొకరు ప్రోత్సహించు కుంటూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ... ఇలాంటి క్రీడా కార్యక్రమాలు ఉద్యోగులు, మీడియా, ప్రజా ప్రతినిధుల మధ్య బంధాన్ని బలోపేతం చేయడమే కాకుండా, వారి మానసిక, శారీరక ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తాయన్నారు. క్రీడలు ఉత్సాహాన్ని, సామరస్యాన్ని పెంపొందిస్తాయని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని కమిషనర్ ఆర్.వి కర్ణన్ పేర్కొన్నారు. డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ... క్రీడలు మానసిక ఉల్లాసం తో పాటుగా క్రీడా స్ఫూర్తి పెరుగుతుందని అన్నారు. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారందరికీ మేయర్, డిప్యూటీ మేయర్, కమిషనర్ లు బహుమతులు, షీల్డ్ లను అందజేశారు. పాల్గొన్న వారందరికీ జీహెచ్ఎంసీ తరపున అభినందనలు తెలియజేశారు. ఈ స్పోర్ట్స్ మీట్ విజయవంతం కావడంతో, నగరంలో క్రీడా వాతావరణాన్ని పెంపొందించడానికి జీహెచ్ఎంసీ కట్టుబడి ఉందని మరోసారి రుజువైంది. ఈ ముగింపు కార్యక్రమంలో ఏ సి స్పోర్ట్స్ సుభద్ర కార్పొరేటర్లు ,డైరెక్టర్ వాణి దేవి అసిస్టెంట్ డైరెక్టర్ లు కోచ్ లు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ విద్యార్థులు అలవర్చుకోవాలి

### -జిల్లా విద్యా శాఖ అధికారిణి రోహిణి



అమీర్ పేట,మేజర్ న్యూస్: పర్యావరణ పరిరక్షణను విద్యార్థులు అలవర్చుకోవాలని జిల్లా విద్యా శాఖ అధికారిణి రోహిణి అన్నారు.హరిత్ దా వే ఆఫ్ లైఫ్ అనే నినాదంతో జరగనున్న నేషనల్ స్టూడెంట్ పర్యావరణ కాంపిటీషన్ 2025 పోస్టరును ఆమె ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలు నాటడం, నీటిని సంరక్షించడం,వ్యర్థాలను వేరు చేసే విధానాలను అనుసరించడం విద్యార్థి దశ నుంచి అలవడాలని పేర్కొన్నారు.విద్యార్థులు ఆయా అంశాల్లో ప్రోత్సహించేందుకు కేంద్ర విద్యా పర్యావరణ మంత్రిత్వ శాఖల సహకారంతో ఈ పోటీని నిర్వహిస్తున్నామన్నారు.అందుకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు నేటి నుంచి ప్రారంభమవుతాయని,జూలై 21 వరకు విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని పేర్కొన్నారు.ఐదు విభాగాల్లో పోటీ ఉంటుందని,ఒకటో తరగతి చదివే విద్యార్థుల నుంచి పరిశోధన విద్యార్థుల వరకు పోటీలో పాల్గొనవచ్చని వివరించారు. ఎలాంటి రుసుము చెల్లించే అవసరం లేకుండా ఈకో మిత్ర మొబైల్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని వెల్లడించారు. యాప్ కోసం %ట్ప్రజూం://వషిశీఎఱ్తీఖఎ.ఖజూజూ/అంజూఎ%/ లింకును అనుసరించాలని సూచించారు. పోటీకి సంబంధించిన ఫలితాలు అగస్టు 30న విడుదలవుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి పి.దర్మేంద్ర రావు,డీఈఓ కార్యాలయ సూపరింటెండెంట్ రాజేందర్,ప్రియదర్శిని ఎన్జీఓ ప్రతినిధి సుబ్బలక్ష్మి,సన్నిహిత ఎన్జీఓ ప్రతినిధి ఉషారాణి తదితరులున్నారు.

## కామిశెట్టి వెంకట్ జీవితం అందరికీ ఆదర్శం



హయత్ నగర్, మేజర్ న్యూస్: కామిశెట్టి వెంకట్ గారి జీవితం అందరికీ ఆదర్శమని టీ పీ సి సి ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. సోమవారం ఆయన నివాసానికి వచ్చిన సందర్భంగా ఆర్య వైశ్య ముద్దుబిడ్డ కామిశెట్టి ప్రభాకర్ ని ఘనంగా సన్మానించి, ఇంట్లో భోజనం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ మాట్లాడుతాడో లేడో అనుకున్న పిల్లాడు మాట్లాడడం కాదు పెదాలు కదిలించి స్వరం బయటకి రాకుండా పెదాలు కదిలించి పాటలు పడుతున్నాడు అని ఆయన జీవితం అందరికీ ఆదర్శం అని ఆయన అన్నారు. దేశంలోనే పేరు రాష్ట్రపతి అవార్డు , తెలుగు బుక్, జీనియస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సాధించాడు అని ఆయన తెలిపారు.

# ఉన్నతమైన జీవనశైలికి నిదర్శనం

## -ఆశ్రిత గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ సత్యమూర్తి



అమీర్ పేట,మేజర్ న్యూస్: తమ సంస్థ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఏరో విల్లాస్ ఉన్నతమైన జీవనశైలికి నిదర్శనమని ఆశ్రిత గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ సత్యమూర్తి అన్నారు. విల్లాలకు సంబంధించిన ప్రారంభోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ప్రారంభోత్సవానికి ముఖ్య ఆహ్వానితులుగా ప్రముఖ నటుడు, రచయిత,కవి,దర్శకుడు తనికెళ్ళ భరణి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సత్యమూర్తి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ అంతర్జాతీ విమానాశ్రయానికి సమీపంలో ఉన్న శంషాబాద్ లోని శాతంరాయి కాలనీలో ఏరో విల్లాస్ ఉందన్నారు. ఈ గేటెడ్ కమ్యూనిటీలో ప్రతి విల్లాను జాగ్రత్తగా, అందంగా డిజైన్ చేశారన్నారు. ఆధునిక హంగులతో పాటు హాయిని అందించే విధంగా విల్లాలు నిర్మించారన్నారు. అందాన్ని, సమతుల్యతను ఒకే చోట చేర్చిన అద్భుతమైన స్థలమని వివరించారు. ఏరో విల్లాస్‌లో బుకింగ్‌లు మొదలయ్యాయని, ఆసక్తి ఉన్న కొనుగోలుదారులు,పెట్టుబడిదారులు ప్రైవేట్ టూర్లు బుక్ చేసుకోవచ్చని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రిత గ్రూప్ డైరెక్టర్ శౌక్తిక్ రెడ్డి,సలహాదారు పురుషోత్తం రెడ్డి,ఆర్కిటెక్ట్ మేఘన తదితరులున్నారు.

## తెలంగాణ సాంస్కృతిక సలహామండలి ఛైర్మెన్‌గా ప్రొ.కోదండరాం!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : 20మంది సభ్యులతో తెలంగాణ సాంస్కృతిక సలహామండలిని రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది. ఈమేరకు జీవో జారీ చేసారు. ఛైర్మెన్‌గా ఎమ్మెల్సీ ప్రొ.కోదండరాంను నియమించారు. డా. మామిడి హరిక్రిష్ణ, ప్రొ. అలేఖ్యపుంజాల,డా. వెన్నెల గద్దర్ తో పాటు సుద్దాల అశోక్‌తేజా, బి.నర్సింగ్‌రావు, జయరాజ్, సంగిశెట్టి శ్రీనివాస్,ప్రొ.కోయి కోటేశ్వరరావు, డా. పసునూరి రవీందర్, దరువు అంజన్న,దరువు ఎల్లన్న, ఏ.నాగరాజు(తెలంగాణధూంధాం),ఏపూరి సోమన్న, రవికుమార్(ఒగ్గు)నేర్నాల కిశోర్,డా. ఖాజాపాషా,యాకూబ్,జూకంటి జగన్నాథం కమిటీ సభ్యులుగా ఉన్నారు.

# బోనాల నిర్వహణకు ప్రత్యేక నిధులు

## -టీపీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ

అమీర్ పేట,మేజర్ న్యూస్: నగరంలో బోనాల నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించిందని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు,సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు. బల్కంపేట శ్రీ ఎల్లమ్మ కల్యాణోత్సవంలో భాగంగా సోమవారం అమ్మవారికి చేసిన వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కోట నీలిమ మాట్లాడుతూ అమ్మవారికి వస్త్రాలను సమర్పించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అందరినీ కలుపుకొని ముందుకు సాగుతున్నామన్నారు. భక్తులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకుంటున్నామని వివరించారు. అందుకు అనుగుణంగా దర్శన ఏర్పాట్లను చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ మహేందర్ గౌడ్, సూపరింటిండెంట్ హైమవతి,ట్రస్ట్ బోర్డు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



# వ్యక్తి దారుణ హత్య




హయత్ నగర్, మేజర్ న్యూస్ః ఓ వ్యక్తిని దారుణంగా హత్య చేసి పడేసిన ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మాయిగూడ శివారులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాచిగూడకు చెందిన అశోక్ యాదవ్ స్థానికంగా జ్యూస్ షాప్ నడుపుతున్నాడని గుర్తించినట్లు చెప్పారు. కాగా, సోమవారం ఉదయం తిమ్మాయిగూడ శివారులోని నిర్మానుష్య ప్రాంతంలో అశోక్ యాదవ్ మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పరిశీలించగా, దుండగులు బండరాయితో మోది హత్య చేసినట్లు ఆనవాళ్లు లభ్యమయ్యాయన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. క్లూస్ టీం ద్వారా ఘటనా స్థలంలో ఆధారాలు సేకరిస్తున్నారు. హత్యకు గల కారణాలు, నిందితుల వివరాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. పాత కక్షలు లేదా ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

# వైభవంగా కల్పనా కళానికేతన్ 28వ వార్షికోత్సవం..

## 2 పద్యనాటకాల ప్రదర్శన..

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ,కల్పన కళానికేతన్ 28వ వార్షికోత్సవం పద్యనాటక వేడుకలు త్యాగరాయగానసభలో నిర్వహించారు. శ్రీకృష్ణ తులాభారం పద్యనాటకం ప్రదర్శించారు. టి.బాబురాజు,మన్నె సర్వేశ్వరరావు, మల్లాది భాస్కర్, సాయిలక్ష్మి చాగంటి, సురభి వెంగమాంబ, మాధవి ఈనాటకంలో నటించారు. శ్రీకృష్ణరాయబారం శయన దృశ్యం పద్యనాటకంను ప్రదర్శించారు. జి.కిశోర్‌కుమార్, జి.శ్రీనివాస్, దొంతి జంగయ్యగౌడ్ ఈ నాటకంలో పాల్గొన్నారు. డా. నామాచంద్రబాబునాయుడు( సంగీతం),బి.పరమేశ్(మేకప్) ,దామోదరం నాగేందర్ పాల్గొన్నారు. డా. ఎంకె రాము, డా. వంశీరామరాజు, డా. జొన్నలగడ్డ జగన్‌మోహన్‌రావు,పొన్నం శ్రీనివాసరావు, అరికట్ల వెంకటేశ్ అతిథులుగా పాల్గొన్నారు. బ్రహ్మం డోలక్,రమణాచారి యాంకర్,సురభి సంతోష్ సెట్స్,సుధీర్ ఫొటోగ్రఫీ సహకారం అందించారు.

## ప్రజావాణి దరఖాస్తులకు సత్వర పరిష్కారం




కొంపల్లి మేజర్ న్యూస్ : జిల్లాలో ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని అధికారులు సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. సోమవారం కత్బులపూర్ గాజులరామారం సార్కిల్ 25 పరిధిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిహెఎంసి మొత్తం 10వినతిపత్రంలు తీసుకోవటం జరిగింది. టౌన్ ప్లానింగ్ విభాగం 4, ఇంజనీరింగ్ విభాగం 3, టాక్స్ విభాగం 2, శానిటేషన్ విభాగం 1, గాజులరామారం సర్కిల్ 26లో మొత్తం 13 దరఖాస్తులుస్వీకరించటం జరిగిందని తెలిపారు. ఇంజనీరింగ్ విభాగము 5, టౌనప్లానింగ్ విభాగము 8 దరఖాస్తులు స్వికరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పూర్తిగా పరిశీలించి సమస్యల పరిస్కారం దిశగా చెర్యలు తీసుకుంటామని తెలిపారు.

## విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ





హయత్ నగర్, మేజర్ న్యూస్ః హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వం ఇస్తున్న నోట్ బుక్స్‌ను కాంగ్రెస్ పార్టీ హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగౌని రవీందర్ గౌడ్, ఏఏపీసీ ఛైర్మన్ పారంద నవనీత, హెచ్ఎం వనజతో కలిసి పంపిణీ చేశారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా హెచ్ఎం స్కూల్‌లో ఉన్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన వారు వెంటనే టీపీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్ మధు యాష్కీ గౌడ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు సురేష్ కుమార్, మల్లిక, జెస్సిక, కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్ ముదిరాజు, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్, నరేష్ గౌడ్, గణపతి నాయక్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనాధ ఆశ్రమానికి చేయూత



కొంపల్లి మేజర్ న్యూస్ : హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం సుభాష్ నగర్ లో ఉండే కృపా చిల్డ్రన్ హోమ్ అనాధాశ్రమానికి దాత అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ జీవన్ బాబు చేతుల మీదుగా రూ.5000 ఆర్థిక సాయం అందిస్తున్నట్లు ట్రస్ట్ అధ్యక్షులుమూడే రవి నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హోమ్ నిర్వాహకులు పద్మ తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ బంజారా కమ్యూనిటి హాలు కోసం 5 ఎకరాల స్థలం కేటాయించాలని ఎంపీ ఈటలకు వినతి





జవహర్ నగర్, మేజర్‌న్యూస్‌: జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో సేవాలాల్ బంజారా కమ్యూనిటి హాలు నిర్మాణం కోసం సుమారు 5 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని శ్రీసంత్ సేవాలాల్ బంజారా సంఘం జవ హర్‌నగర్ ప్రతినిధులు మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతిపత్రం సమర్పించారు. సోమవారం జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో భాజాపా నిర్వహించిన సమస్యల పరిష్కారానికై పోరుబాట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీ ఈటల రాజేందర్‌ను సంఘం అధ్యక్షులు రవినాయక్, కేతావత్ సక్కునాయక్, రాంనాయక్ తదితరులు కలిసి 5 ఎకరాల స్థలం కేటాయించడంతో పాటు హాలు నిర్మాణం కొరకు ఎంపీ ఫండ్స్ నుంచి నిధులు మంజూరు చేయాలని కోరారు. బంజారా కులస్థులు 30 సంవత్సరాలు నుంచి జవహర్‌నగర్ ప్రాంతంలో నివసిస్తున్నామని, సంత్ సేవాలాల్ మహరాజ్ ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సంఘ సమావేశాలు నిర్వహించేందుకు సరియగు స్థలం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఈసదర్భంగా సంఘం అధ్యక్షులు రవి తెలిపారు. జవహర్‌నగర్‌లో తమ సంఘానికి 5 ఎకరాల స్థలంతో పాటు భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో రాజునాయక్, రాములాల్‌నాయక్, చందునాయక్, రాజునాయక్, శ్రీనునాయక్, రవిందర్ నాయక్ తదితరులు ఉన్నారు.

## పెండింగ్ పనులను త్వరలో పూర్తి చేస్తాం - రహ్మత్‌నగర్ పర్యటనలో మేయర్ విజయలక్ష్మీ



రహ్మత్‌నగర్.మేజర్ న్యూస్.. డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను సాధ్యమైనంత త్వరలో పూర్తి చేయడానికి కార్యచరణ రూపొందించడం జరుగుతుందని నగర మేయర్ గద్వాల విజయ లక్ష్మీ వెల్లడించారు. స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి సంబంధిత శాఖ అధికారులతో కలిసి విజయ లక్ష్మీ సోమవారం డివిజన్ పరిధిలోని కార్మికనగర్, బ్రహ్మశంకర్‌నగర్, టీ.అంజయ్యనగర్ బస్తీలలో పర్యటించి స్థానిక మహిళల ద్వార వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీఆర్‌హిల్స్ ప్లే గ్రౌండ్ అలాగే రహ్మత్‌నగర్ చౌరస్తాలో చేపట్టనున్న అభివృద్ధి పనులపై కార్పొరేటర్, అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మౌలిక వసతులలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలన్న సంకల్పముతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న చర్యల కారణంగా చాలా శాతం సమస్యలకు పరిష్కారం చూపగలుగుతున్నామని పేర్కొంటు మిగిలిన అభివృద్ధి పనులు త్వరతగతిన పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. రహ్మత్‌నగర్ డివిజన్ బస్తీలలో ఉన్న సమస్యలకు కార్పొరేటర్ సీఎన్.రెడ్డి కృషి ఫలితంగా వేగంగా చర్యలు తీసుకోవడం అలాగే రహ్మత్‌నగర్ చౌరస్తా, ఎస్పీఆర్‌హిల్స్‌లోని ప్లే గ్రౌండ్ అభివృద్ధి పనులకు కార్యచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ జోనల్ కమీషనర్ హేమంత్ సహదేవ్, సర్కిల్ 19 డీసీ జకియా సుల్తానా, టౌన్ ప్లానింగ్ ఏసీపీ ప్రసిదా, సీఈ రత్నాకర్, ఈఈ ఇంద్రబాయి, కాంగ్రెస్ పార్టీ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీనటరాజ గాన కళావేదిక పాటల విభావరి!

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :శ్రీనటరాజ గాన కళావేదిక ఆధ్వర్యంలో సంగీత గురువు శారద పుట్టినరోజు వేడుకలు త్యాగరాయగానసభలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీనటరాజ-అధ్యక్షులు కొప్పరపు వెంకటరావు (రిటైర్డ్ డీఎం సివిల్ సప్లైయిస్ కార్పొరేషన్) నిర్వహించారు..పుట్టినరోజే పండుగే అందరికి-శీర్షికన సినీసంగీత విభావరి నిర్వహించారు..వెంకట్రావు తో పాటు పాటలు పాడినవారు వీరే-సుబ్బిరెడ్డి,జవహర్ డోల, గోపాల్, ఆర్.రామ్మూర్తి, చందు, రఘునాథశర్మ,రాజేశ్‌రెడ్డి,బీటీకే మారుతీరావు, జి. రామకృష్ణ, డి. వేణుగోపాల్,ఎస్.అనురాధ,భువనరాధారాణి, డి.లక్ష్మీగోపాల్, సిరి,సుజాత, వెంకటరమణలు పాటలను ఆలపిస్తారు.కళావీఎస్ జనార్ధనమూర్తి,డా.మల్లెపూల వెంకటరమణ, యస్ యస్ చంద్రశేఖర్ అతిథులుగా పాల్గొన్నారు. ఉదయ్‌కుమార్ ట్రాక్స్ సహకారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గాయని శారదకు ఆత్మీయ సత్కారం జరిగింది. కొప్పరపు వెంకటరావు ఈ వేడుకను నిర్వహించారు. ఇది సంస్థ 75వ కార్యక్రమమని ఆయన తెలిపారు.

## విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ




హయత్ నగర్, మేజర్ న్యూస్‌: హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వం ఇస్తున్న నోట్ బుక్స్‌ను కాంగ్రెస్ పార్టీ హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని రవీందర్ గౌడ్, ఏపీపీసీ చైర్మన్ పారంద నవనీత, హెచ్ఎం వనజతో కలిసి పంపిణీ చేశారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా హెచ్ఎం స్కూల్‌లో ఉన్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన వారు వెంటనే టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు సురేష్ కుమార్, మల్లిక, జెస్సిక, కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్ ముదిరాజు, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్, నరేష్ గౌడ్, గణపతి నాయక్, నగేష్ పాల్గొన్నారు.

## ఆటోలో మరిచిపోయిన బ్యాగ్‌ను తిరిగి మహిళకు అప్పగింత



రహ్మత్‌నగర్.మేజర్ న్యూస్.. సామాజిక సేవలో తనవంతు బాధ్యతగా భావించి తన ఆటోలో పొరపాటున మరిచి పోయిన బ్యాగ్‌ను తిరిగి మహిళకు అందజేసిన ఆటో డ్రైవర్ సికిందర్ ఎంతో అభినందనీయుడు అని జూబ్లీహిల్స్ జోన్ సీపీఎం పార్టీ నాయకులు సాయి శేషగిరిరావు హర్షం వ్యక్తం చేశారు. మూడు రోజుల క్రితం తేజస్వని అను మహిళ ఎస్ఆర్‌నగర్‌లో ఆటో నుండి దిగిన సమయంలో తన బ్యాగ్ మరిచిపోయింది కొంత సమయం తరువాత గమనించిన డ్రైవర్ సికిందర్ వెంటనే సీపీఎం నేత శేషగిరి రావుకు విషయం తెలియజేశారు. బ్యాగ్‌లో ఉన్న ఆధార్ కార్డు సహాయంతో ఖమ్మంకు చెందిన వారిగా గుర్తించి అక్కడి సీపీఎం పార్టీ నేతల సహకారంతో సోమవారం సాయి శేషగిరి రావు సికిందర్ చేతుల మీదుగా తేజస్వనికి తిరిగి బ్యాగ్‌ను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సహకారం అందజేసిన ఖమ్మం సీపీఎం పార్టీ నేతలకు శేషగిరి రావు కృతజ్ఞతలు తెలిపారు. ఆటో డ్రైవర్ నిజాయితిపై హర్షం వ్యక్తం చేస్తు మహిళ సికిందర్‌కు బహుమతిని అందజేశారు. పార్టీ నేతలు జూకటి స్వామి, నహీం పటేల్, పెద్ద కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



కొంపల్లి, మేజర్ న్యూస్‌: పేట్ బషీరాబాద్ పీఎస్ పరిధి కొంపల్లి మున్సిపాలిటీలో గల మైరా అపార్ట్మెంట్స్ వెనక ప్రదేశంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని గుర్తించినట్లు పోలీసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మైరా అపార్ట్ మెంట్స్ వెనుక భాగంలోని ఖాళీ స్థలంలో ఉన్న చెట్ల పొదల్లో సుమారు 25-35 ఏళ్ల ఓ గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం కుళ్ళిపోయిన స్థితిలో లభ్యమైందని, సదరు వ్యక్తి మృతదేహం కుడి చేతికి సిల్వర్ కలర్ కడియం ఉందని, ఒంటిపై ఎలాంటి బట్టలు లేవని తెలిపారు. ఈ వ్యక్తి తలపై ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు చెట్ల పొదల్లోకి తీసుకెళ్లి రాళ్లతో తీవ్రంగా కొట్టి ఉంటారని, దీంతో తలకు తీవ్ర రక్తస్రావం జరిగి మృతిచెంది ఉండవచ్చునని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పేట్ బషీరాబాద్ పోలీసులు తెలిపారు.

## నాలా, అప్రోచ్ రోడ్ పనులు చేపట్టి ట్రాఫిక్‌ను తగ్గించాలి

**- బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్**



కొంపల్లి, మేజర్ న్యూస్‌: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సోమవారం 131 - కుత్బుల్లాపూర్ డివిజన్ రామిరెడ్డి నగర్, పాపయ్య యాదవ్ నగర్ లలో ఆయా విభాగాల అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా సుచిత్ర, అల్వాల్, బ్యాంక్ కాలనీ వంటి ప్రాంత వాసులు త్వరగా వారి గమ్యస్థానాలను చేరేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న ఐడిపిఎల్ నుంచి రామ్ రెడ్డి నగర్, పాపయ్య యాదవ్ నగర్ ల మీదుగా ఉన్న రోడ్డుపై ఉదయం, సాయంత్రం వేళల్లో అధిక సంఖ్యలో వాహనాలు తిరగడం వల్ల తీవ్ర రద్దీగా మారుతుందని, పోటీ పరీక్షల సమయాల్లో అయితే ఇది మరింత రద్దీగా మారుతుందని తద్వారా పిల్లలు, కాలనీలలోని వయోవృద్దులు ఆ రోడ్డులో నడవలేక తీవ్ర అవస్థలు పడుతున్నారని, ఈ సమస్యను తగ్గించేందుకు ఐడిపిఎల్ నుంచి దిల్ కుష్ నగర్ వరకు అప్రోచ్ రోడ్డు నిర్మాణము చేపట్టాలని స్థానికులు ఎమ్మెల్యేని కోరారు. అదేవిధంగా పాపయ్య యాదవ్ నగర్, రాంరెడ్డి నగర్ లలో నెలకొని ఉన్న కల్వర్టు నిర్మాణ పనులు, బ్రిడ్జి నిర్మాణం, విస్తరణ, 100 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు, మసీదు నుండి భూగర్భ డ్రైనేజీ పనులను చేపట్టడం వంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... ఐడిపిఎల్ నుంచి దిల్ కుష్ నగర్ వరకు అప్రోచ్ రోడ్డు నిర్మాణంతో పాటు, నాలా బ్రిడ్జి పనులను, రామిరెడ్డి నగర్ లో నూతన కల్వర్టు నిర్మాణము, భూగర్భ డ్రైనేజీ పనులను, ప్రధాన రహదారిని 100 ఫీట్లకు విస్తరించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గతంలో 2020లో తెలంగాణ ప్రభుత్వం గెజిట్ ద్వారా దిల్ కుష్ నగర్ నుంచి పాపయ్య యాదవ్ నగర్ వరకు చేపట్టడం జరిగిందని, తద్వారా ట్రాఫిక్ రద్దీని తగ్గించామని, ఈ ఐడిపిఎల్ మెయిన్ రోడ్డు నుంచి రామ్ రెడ్డి నగర్, పాపయ్య యాదవ నగర్ లకు అప్రోచ్ రోడ్డు నిర్మాణం చేపడితే ట్రాఫిక్ సమస్యను మరింత పరిష్కరించవచ్చని అన్నారు. అనంతరం స్థానిక హనుమాన్ దేవాలయం నందు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఈ పాపమ్మ, ఏఈ అనురాగ్, మాజీ కార్పొరేటర్ కెఎం. గౌరీష్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దుదిమెట్ల సోమేష్ యాదవ్, నాయకులు సురేందర్ రెడ్డి, బొంబాయి శ్రీను, నార్లగంటి బాలయ్య, నార్లకంటి రమేష్, రమణారెడ్డి, రామిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు యాదవరెడ్డి, ఉపాధ్యక్షులు హీరాలాల్ భాటి, పాపిరెడ్డి, కోశాధికారి చంద్ర శేఖర్ రెడ్డి, సుభాష్ గౌడ్, రవీందర్ రెడ్డి, జయేంద్ర గౌడ్, సత్యనారాయణ, పాపయ్య యాదవ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు భవ్ నారాయణ, సాయిబాబు, నరసింహ రెడ్డి, పీసీ రావు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మెడ్ ప్లస్ మెడికల్ షాప్‌ను ప్రారంభించిన శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ మెయిన్ రోడ్డులో సోమవారం నూతనంగా ఏర్పాటు చేసిన మెడ్ ప్లస్ మెడికల్ షాప్ ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యతమైన ఔషధాలను ప్రజలకు అందించి వారి మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రాఘవేందర్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు గండిగూడెం విజయ, ఉప్పరి బాలకృష్ణ, నాయకులు నీలం రెడ్డి, జి.రమేష్, జి.శ్రీకాంత్, జి.ఆంజనేయులు, జి.మల్లేష్, జి.రాము, జి.నవీన్, నిర్వాహకులు జి.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.